ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త
ఆదివారం 11, ఫిబ్రవరి 2024
16 పేజీలు

## నాబార్డ్ ఆధ్వర్యంలో ఈ నెల 15న కొత్తగూడెంలో 'వన్ డిస్ట్రిక్ట్ వన్ ఎగ్జిబిషన్'



పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ ప్రియాంక అల

2వ పేజీలో...

# పేదలకు భరోసానిచ్చే.. బడ్జెట్



- ప్రాధాన్యత రంగాలను పట్టించుకోలేదు
- వ్యవసాయ రంగానికి నిధుల్లో కోత
- రైతు, పేద వర్గాల్లో హర్షం
- అంచనా బడ్జెట్‌పై మిశ్రమ స్పందన

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క శనివారం ప్రవేశపెట్టిన అంచనా బడ్జెట్‌పై అధికార, విపక్ష పార్టీలకు చెందిన నేతల నుంచి మిశ్రమ స్పందన లభించింది.. ఇది పేద మధ్యతరగతి రైతులకు పూర్తి భరోసానిచ్చే బడ్జెట్.. కౌలు రైతులు రైతులే కాదన్న గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా తెలిసింది.. కౌలు రైతులకు రైతు భరోసాతో పాటు భీమ సౌకర్యం కల్పించారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ గృహాలు నిర్మాణానికి నిధులు కేటాయించారు. అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కింద ఐదు లక్షల బీమా కల్పించడం హర్షించదగ్గ విషయం.. 6 గ్యారంటీలు అమలు చేసి పేదల కళ్ళలో ఆనందాన్ని చూడడమే లక్ష్యంగా బడ్జెట్ రూపొందించారు. అన్ని రంగాలకు సమ ప్రాధాన్యతనిచ్చి ప్రజా రంజక బడ్జెట్‌గా ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో ప్రాధాన్యత రంగాలను పట్టించుకోలేదు.. విద్యారంగానికి 15 శాతం నిధులు అన్నారు 7.5 శాతం నిధులతో సరిపెట్టారు. వ్యవసాయ రంగానికి 7085 కోట్లు కోత విధించి వ్యవసాయ రంగానికి మేలు ఎలా చేస్తారు..! అంకెల గారడీతో అభివృద్ధి జరగదు. ఆరు గ్యారెంటీల అమలు అనుమానమే.. బడ్జెట్ తీరు చూస్తూ ఉంటే ఆరు గ్యారెంటీల అమలే లక్ష్యంగా రూపొందించినట్లు అనిపిస్తుంది.



2లో..

# ప్రమాదపు అంచుల్లో ప్రయాణం

- -ఆదమరిస్తే అంతే సంగతులు
- -గాలిలో కూలీల ప్రాణాలు
- -కూలీల భద్రతకు భరోసా ఏదీ
- -కూలీలను తరలించే వాహనాలతో పొంచి ఉన్న ప్రమాదం
- -గత సంఘటనలు పునరావృతం అయ్యేనా..?
- -సౌండ్ సిస్టం బాక్సులతో ప్రమాదాలకు అవకాశం
- -పోలీసు శాఖ అప్రమత్తం అవ్వాలి

చర్ల, ప్రభాతవార్త : రైతులు వ్యవసాయ పనుల కోసం కూలీలను తరలించే క్రమంలో ట్రాక్టర్‌లు, టాటా ఏస్, బొలేరా వాహనాలను ఉపయోగించే వాహనాలతో ప్రమాదం పొంచి ఉంది. మిర్చి కోతల సీజన్ ప్రారంభం అవ్వడంతో ఛత్తీస్‌గఢ్‌తో పాటు ఇతర ప్రాంతాల నుండి వేల సంఖ్యలో కూలీలను తరలిస్తున్నారు. ఈ క్రమంలో వాహనాలలో పరిమితికి మించి కూలీలను తరలిస్తున్నారు. పరిమితికి మించి కూలీలను వాహనాలలో తరలించడం వలన అనేక సార్లు ప్రమాదాలు చోటుచేసుకున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే మోటార్ వెహికల్ తనిఖీ అధికారులు, పోలీసులు స్పందిస్తున్నారు తప్ప పరిమితికి మంచి వాహనాలలో కూలీల తరలింపుకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు.





2లో..



16లో..

# నిలువెల్లా నిర్లక్ష్యం!

ఇల్లెందు, ప్రభాతవార్త: ఆశ్రమ పాఠశాల నిర్మించాలంటే రూ. వందలకోట్లతో ముడిపడిన అంశం. నూతన హంగులతో సకల సౌకర్యాలతో కూడిన వసతులను కల్పించారు. అంతేకాదు ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన విద్యార్థులో విద్యా ప్రమాణాలను పెంపొందించడానికి ఉపాధ్యా యులకు పాఠశాలల్లోనే క్వార్టర్లను ఏర్పాటు చేస్తారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఇల్లెందులో రెండు మూడు మినహా మిగతా ఆశ్రమాల్లో అన్ని హంగులతో ఏర్పాటైనవే. ఈ నేపథ్యాన్ని పరిశీలిద్దాం.

# పేదలకు భరోసానిచ్చే బడ్జెట్

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎవరు ఏమన్నారు వారి మాటల్లోనే..

**ఇది ప్రజా రంజక బడ్జెట్..**

**పువ్వాడ దుర్గాప్రసాద్ . జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు**

కాంగ్రెస్ ఇందిరమ్మ సంక్షేమ రాజ్య లక్ష్యంగా ప్రవేశపెట్టిన అంచనా బడ్జెట్ ప్రజా రంజకమైంది .పేద మధ్యతరగతి రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలకు భరోసానిస్తోంది... ఆయా రంగాల్లో హర్షం వ్యక్తం అవుతోంది.. అన్ని రంగాలకు ప్రాధాన్యతనిచ్చి ఆచరణ సాధ్యమయ్యే విధంగా బడ్జెట్ను రూపొందించారు.. 6 గ్యారంటీలు కచ్చితంగా అమలు చేసి , పేద మధ్యతరగతి వర్గాల ప్రజల కళ్ళల్లో ఆనందాన్ని చూసేలా కాంగ్రెస్ పాలన సాగుతుంది..



**పాత ఫార్ములా మూసలోనే కాంగ్రెస్ బడ్జెట్.. పోటు రంగారావు ప్రజాపంధ నాయకులు.**

కాంగ్రెస్ పార్టీ కొత్తగా ప్రవేశపెట్టిన అంచనా బడ్జెట్ పాత మూస పద్ధతిలోనే ఉన్నట్లు అనిపిస్తోంది .బడ్జెట్లో ప్రాధాన్యత రంగాలను పెద్దగా పట్టించుకోలేదు .విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ బడ్జెట్లో 7.5 శాతం నిధులే కేటాయించారు .నీటిపారుదల రంగానికి నిధుల కేటాయింపు అరకొరగానే జరిగాయి, 6 గ్యారంటీల అమలు అనుమానంగానే ఉంది.



**అంకెల గారడి.. నామ నాగేశ్వరరావు ఖమ్మం ఎంపీ**

అంచనా బడ్జెట్ అంకెల గారడీ లాగా అనిపించింది .గారడీ చేస్తే అభివృద్ధి సాధ్యం కాదు . ప్రధానమైన వ్యవసాయ రంగానికి మా ప్రభుత్వం రూ . 26,831 కోట్లు కేటాయిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం 7085 కోట్ల రూపాయల కోత విధించింది. వ్యవసాయ కూలీలకు భరోసా 12వేల సంగతి, పంటలపై 500 బోనస్ సంగతి చెప్పలేదు.



**కేటాయించిన నిధులు చిత్తశుద్ధితో ఖర్చు చేయాలి...**

**పోటు ప్రసాద్. సిపిఐ జిల్లా కార్యదర్శి.**

గత ప్రభుత్వం సంక్షేమ రంగాలకు విద్య ,వైద్య రంగాలకు, ఎస్సీ ,ఎస్టీ ,బీసీ , మైనారిటీ సంక్షేమానికి కేటాయించిన నిధుల్లోంచి కనీసం సగం కూడా ఖర్చు చేయలేదు . ,కాంగ్రెస్ ప్రభుత్వం అంచనా బడ్జెట్లో కేటాయించిన నిధులను ఆయా రంగాలకు చిత్తశుద్ధితో ఖర్చు చేయాలి . ఖమ్మం జిల్లా సాగునీటి ప్రాజెక్టులైన సీతారామ ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించాలి . ఇతర ప్రాజెక్టులకు ప్రాధాన్యతను ఇవ్వాలి..



**బడ్జెట్లో సమగ్రత లోపించింది**

**ఎర్ర శ్రీకాంత్. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు**

కాంగ్రెస్ ప్రవేశపెట్టిన అంచనా బడ్జెట్లో సమగ్రత కనిపించడం లేదు. భారీ బడ్జెట్ అనిపించినప్పటికీ , ఏ రంగానికి కూడా చెప్పుకోదగిన కేటాయింపులు జరగలేదు. 6 గ్యారంటీల అమలే లక్ష్యంగా ఈ బడ్జెట్ రూపొందించినట్లు అనిపిస్తుంది. ఇలా అధికార విపక్ష పార్టీలకు చెందిన నాయకులు బడ్జెట్ పై తమ అభిప్రాయాలను వార్తతో పంచుకున్నారు.



# ప్రమాదపు అంచుల్లో ప్రయాణం



**(మొదటి పేజీ తరువాయి..)**

రెక్కాడితే కానీ డొక్కాడని వలస, వ్యవసాయ కూలీలు వాహనాల్లో ఇరుక్కొని మరి ప్రయాణం చేయాల్సి వస్తుంది. గతంలో ఛత్తీస్‌ఘడ్ వలస కూలీలు, చర్ల, దుమ్ముగూడెం ప్రాంతాలకు చెందిన కూలీలను తరలించే ట్రాక్టర్‌లు బొలోరో వాహనాలు ప్రమాదాలు జరిగి కూలీలు మరణించిన సంఘటనలు ఉన్నాయి. అయినా తీరు మారని వాహనాల యజమానులు డబ్బే ప్రధానంగా పరిమితికి మించి కూలీలను తరలిస్తున్నారు. వ్యవసాయ రైతులు ప్రమాదాలు జరిగినప్పుడు ఇబ్బందులు పడడమే తప్ప ఏనాడు కూలీల గురించి ఆలోంచిన దాఖలాలు లేవు. ఇటువంటి సంఘటనలు ప్రతి ఏడాది జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులు తమ కేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. పనికి వెళ్తే గాని పూటగడవని వ్యవసాయ కూలీలు ఏమీ చేయలేని నిస్సాయ స్థితిలో ఉండిపోతున్నారు. వ్యవసాయ కూలీల కోసం పనిచేస్తున్న కార్మిక సంఘాలు, ఎర్రజెండా పార్టీలు కూడా వారి భద్రత గురించి పట్టించుకున్న పాపాన పోలేదు.

**–గాలిలో కూలీల ప్రాణాలు**

మండలంలో వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మిర్చికోతలు ప్రారంభమయ్యాయి. మిర్చికోతల నిమిత్తం ఛత్తీస్‌ఘడ్, చర్ల, దుమ్ముగూడెం మండలాల నుండి వందలాది మంది కూలీలను నిత్యం వాహనాల ద్వారా రైతులు తరలిస్తున్నారు. ఒక్కొక్క వాహనంలో 60 నుండి 40 మంది వరకు కూలీలను తరలిస్తున్నారు. ఆయా వాహనాలలో పరిమితికి మించి ఎక్కించడంతో కనీసం కూర్చోవడానికి వీలు లేకపోవడంతో ట్రాక్టర్ సైడ్ డోర్ల్, బొలోరో వాహనాల టాప్‌పైన కూర్చోని మరి ప్రయాణం సాగిస్తున్నారు. ఇదే సమయంలో డ్రైవర్ సైతం మితిమీరిన వేగంతో వాహనాలను నడుపుతున్నారు. గతుకుల రోడ్లు పరిమితికి మించి వాహనాలు వేగంగా నడపడం



వలన ప్రమాదాలు జరుగుతున్నాయి. బొలోరో, టాటా ఏసీ, మొదలగు వాహనాల వేగానికి అంతే ఉండడం లేదు.

**–వాహనాలకు అమర్చిన సౌండ్ సిస్టంతో మరింత ప్రమాదం**

వ్యవసాయ పనుల కోసం రైతులు వినియోగించే ట్రాక్టర్‌లకు అమర్చిన డెక్కులు (సౌండ్ సిస్టం బాక్సులు)లతో ప్రమాదం మరింత పొంచి ఉంది. కూలీలను తరలించే క్రమంలో డ్రైవర్‌లు డెక్కు సౌండ్ సిస్టం ఉపయోగించడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. విపరీతమైన సౌండ్ కారణంగా వెనక నుండి వచ్చే వాహనదారులు సైరన్ ఇస్తున్నా పట్టించుకోకుండా తమ గమ్యస్థానాలకు తొందరగా చేరాలని, మితి మీరిన వేగంతో వాహనాలను నడుపుతున్నారు. ఆయ వాహనాలలో ప్రయాణించే కూలీలను ఏమైనా జరిగినా డ్రైవర్‌లు పట్టించుకోవడం లేకుండా మితిమీరిన వేగంతో వెళ్తున్నారు. ఈ క్రమంలోనే మండలంలో అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే మోటార్ వాహనాల తనిఖీల అధికారులు, పోలీసులు స్పందిస్తున్నారు తప్ప కూలీల భద్రతకు భరోసా ఇవ్వడం లేదు.

**–పోలీసు శాఖ స్పందించాలి**

వ్యవసాయ కూలీలను తరలించే క్రమంలో రోజు రోజుకు జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని పోలీసు శాఖ స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వ్యవసాయ రైతులకు వాహనాల డ్రైవర్‌లకు కూలీల భద్రతపై కౌన్సిలింగ్ ఇచ్చి వాహనాలకు అమర్చిన సౌండ్ సిస్టం బాక్స్‌లను తొలగించి కూలీల భద్రతకు భరోసా ఇవ్వాలని కోరుతున్నారు.

# నాబార్డ్ ఆధ్వర్యంలో ఈ నెల 15న కొత్తగూడెంలో 'వన్ డిస్ట్రిక్ట్ వన్ ఎగ్జిబిషన్'

## - పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ ప్రియాంక అల

**కొత్తగూడెం, ఫిబ్రవరి 10 – ప్రభాతవార్త:**

నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్) సహకారంతో తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ (టీఎస్‌ఐసీ) ' వన్ డిస్ట్రిక్‌ట వన్ ఎగ్జిబిషన్' కార్యక్రమాన్ని ఈ నెల 15వ తేదీన కొత్తగూడెంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. శనివారం ఐడీవోసీ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో పోస్టర్‌ను ఆవిష్కరించారు. వన్ డే వన్ ఎగ్జిబిషన్‌లో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాలను ఎంపిక చేయడం జరిగిందని, ఈ నెల 15, 16, 17 తేదీల్లో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కొత్తగూడెం కలెక్టరేట్‌లో ఈ నెల 15న, మహబూబ్‌నగర్‌లోని శిల్పారామంలో ఈ నెల 16న, నిజామాబాద్‌లోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో ఈ నెల 17వ తేదీన ఈ ఎగ్జిబిషన్‌లు జరుగుతాయని చెప్పారు. వ్యవసాయం, నీటి పారుదల, వ్యర్థాల నిర్వహణ, పాడి పరిశ్రమ, గ్రామీణాభివృద్ధిలో అట్టడుగు సవాళ్లను పరిష్కరించేందుకు మార్కెట్‌కు సిద్ధంగా ఉన్న తక్కువ ఖర్చుతో రూపొందించిన ఆవిష్కరణలను ప్రదర్శించడానికి ఈ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 30 మంది పల్లె సృజన తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ ఆవిష్కర్తలను ప్రోత్సహించబడినట్లు చెప్పారు. గ్రామీణ ఆవిష్కర్తలు అందుబాటులో ఉన్న వస్తువులు వినియోగించి రూపొందించిన స్థానిక పరిష్కారాలను ప్రోత్సహించే వేదికను రూపొందించడం జరిగిందని అన్నారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిలో రైతులు వాటాదారుల ప్రయోజనం కోసం వారి విస్తరణను సులభతరం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. సంప్రదాయ వాణిజ్య సమర్పణల నుంచి భిన్నంగా గ్రామీణ ప్రాంత, అట్టడుగు ఆవిష్కర్తల కోసం మార్కెట్‌ను ఏర్పాటు చేయడం, కస్టమర్, ఎంగేజ్‌మెంట్, మాన్యుఫ్యాక్టరింగ్, మార్కెటింగ్, వాల్యూచైన్ డెవలప్‌మెంట్ లాంటి వివిధ అంశాలను దృష్టిలో సారించడంతో ఈ ఈవెంట్ లబ్ధిదారులకు ఇన్వెంటివ్ సొల్యూషన్‌లను అన్వేషించడానికి, అవలంభించడానికి అమూల్యమైన అవకాశాన్ని అందిస్తుందని చెప్పారు. ఎంపిక చేసిన అట్టడుగు ఆవిష్కర్తల సమూహం ఆలోచనాత్మకంగా అందించబడుతుందని, ఈ ఎగ్జిబిషన్‌లకు రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, స్వయం సహాయక బృందాలు, స్థానికులు, కళాశాలల విద్యార్థులు సహా హాజరయ్యే అవకాశం ఉందని అన్నారు. ఇతర వివరాలకు వాణి, పీఆర్ మేనేజర్ ఇన్నోవేషన్ సెల్ - 9441191829 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

# డాక్టర్స్ మెడికల్ అకాడమీని అభినందించిన కలెక్టర్

**ఖమ్మం విద్యావిభాగం,ఫిబ్రవరి 10, ప్రభాతవార్త ః**

ఖమ్మం డాక్టర్స్ మెడికల్ అకాడమీ చేస్తున్న సేవలను జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ శనివారం అభినందించారు. ఈ సందర్భంగా అకాడమీ డీఎం జూనియర్ కళాశాల డైరెక్టర్లు రాయల సతీష్‌బాబు, ఈగ భరణి, ఈశ్వరి, సతీష్‌లు జిల్లా కలెక్టర్‌ను తన భాంచర్‌లో కలిశారు. అనంతరం తమ విద్యా సంస్థ చేస్తున్న సేవలను కలెక్టర్‌కు వివరించారు. డాక్టర్స్ మెడికల్ అకాడమీ స్థాపించి 7సంవత్సరాలు అయిందని, 2019లో 7ఎంబీబీఎస్ సీట్లు, 2020లో 18సీట్లు, 2021లో 49, 2022లో 75సీట్లు, 2023లో 95మెడికల్ సీట్లు సాధించడం జరిగిందని తెలిపారు. దేశ వ్యాప్తంగా ప్రాముఖ్యత కలిగిన నగరాలలో ఎంబీబీఎస్ సీట్లు సాదించటం జరిగిందని తెలిపారు. 10వ తరగతిలో అత్యధిక ప్రతిభ కనబరిచిన నిరుపేద విద్యార్థులకు తమ అకాడమీలో ఉచిత కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని నిరుపేద విద్యార్థులను ప్రోత్సహించాలన్న సంకల్పంతో తమ కృషి చేస్తుందని కలెక్టర్ వివరించారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్స్ మెడికల్ అకాడమీ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.

**IN THE COURT OF THE HON'BLE VI ADDL.DIST JUDGE: R.R DIST. AT KUKATPALLY**
**IA NO. 1613 OF 2023**
**In**
**OS NO. 44 OF 2005**

**Between:**
S.J. Yeshwant
**...Petitioner/Plaintiff**
**AND**
Smt.Basheerunnisa Begum died per Lr's & 44 Others
**...Respondents/Respondents/ Defendants**

To,
1. Yenegalla Jagan Mohan Rao, S/o Late Venkata Subbaiah, R/o Lakshmidevi palli, Kothagudem, Khammam Dist., Telangana-507101. ( Def No. 17)

Sir,
Please take notice that you all are here by intimated that IA NO. 1613 of 2023 in OS No. 44 of 2005 pending before VI Addl. Dist., Judge, R.R Dist, At Kukatpally, stands posted to 09/02/2024. If you have already appointed your advocate you may appear through your advocate, or you may appear either in person or through advocate, on the said date to represent your case, if any. Lest the same may be heard and decided in your absence.

**//AS per the orders of the Hon'ble VI ADJ, R.R Dist. at Kukatpally L.B Nagar//**

**R.GOPINNAATHH**
**Advocate**

# కేసుల సత్వర పరిష్కారానికి కోర్టు డ్యూటీ అధికారులు బాధ్యతగా పనిచేయాలి

## - జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు



*కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:*

కేసుల సత్వర పరిష్కారానికి కోర్టు డ్యూటీ అధికారులు బాధ్యతగా పనిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. ఎస్పీ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీస్ విభాగంలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ అధికారులతో సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చేలా బాధ్యతగా తమ విధులను నిర్వర్తించాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేస్తూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృసష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రస్తుతం కోర్టు డ్యూటీ అధికారులకు విధుల్లో ఎదురవుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్యస్వామి, సీఐ వెంకటేశ్వర్లు, మణుగూరు సీఐ రమాకాంత్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, కొత్తగూడెం టూటౌన్ సీఐ రమేష్‌లు పాల్గొన్నారు.

# రోడ్డుప్రమాదంలో యువకుడు మృతి

*కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త:*

ఖమ్మం నుంచి కొత్తగూడెం స్కూటీపై వచ్చిన యువకుడు చల్లా దుర్గాప్రసాద్ రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన సంఘటన శనివారం ఉదయం చోటు చేసుకుంది. శనివారం ఉదయం 6 గంటల సమయంలో కొత్తగూడెం మీదుగా రాంపురంకు స్కూటీపై వస్తున్న క్రమంలో హెడ్డాఫీస్ సమీపంలోని సింగరేణి మహిళా కళాశాల వద్ద స్కూటీతో డివైడర్‌ను ఢీకొని తీవ్ర గాయాలతో కిందపడ్డాడు. సెల్ఫ్‌గా డ్రైవింగ్ చేస్తూ స్కూటీని డివైడర్‌కు ఢీకొని ప్రమాదం జరిగిందని సమాచారం అందడంతో కొత్తగూడెం వన్‌టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రక్తపు మడుగులో ఉన్న



దుర్గాప్రసాద్‌ను పరిశీలించి అక్కడికక్కడే దుర్గాప్రసాద్ మరణించినట్లు తల్లిని, బంధువులకు సమాచారం అందించారు. ఖమ్మం పట్టణానికి చెందిన చల్లా ఉమ కుమారుడు చల్లా దుర్గాప్రసాద్ (18) ఐటీఐ పూర్తి చేశారు. తల్లితో కలిసి ఖమ్మంలో నివాసం ఉంటున్నాడు తల్లి చల్లా ఉమ ఖమ్మం మున్సిపాలిటీలో వర్కు చేస్తుంది. రోడ్డు ప్రమాదంలో కుమారుడు చనిపోయిన విషయం తెలుసుకొని కొత్తగూడెం చేరుకుంది. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన తల్లి ఉమతో పాటు బంధువులు అకనకడ రోధిస్తున్న తీరు అందరిని కలిచివేసింది. ప్రమాదవిషయాన్ని బంధువుల ద్వారా తెలుసుకున్నామని, మా అబ్బాయి చనిపోయాడంటే నమ్మడం లేదని రోధించారు. దుర్గాప్రసాద్ అన్నయ్య ఉన్నాడు. గతంలోనే తండ్రి సతీష్ మరణించడం జరిగింది. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొత్తగూడెం వన్‌టౌన్ సీఐ కరుణాకర్ తెలిపారు.

## విద్యార్థులకు సులువైన పద్ధతిలో బోధన సాగించండి.



*కామేపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*

కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన ఉపాధ్యాయ కేంద్ర సమావేశంను మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఏ.శైలా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ....పిల్లలకు రాయడం, చదవడం బాగా రావాలని, ఇంగ్లీష్ మీద కూడా ప్రావీణ్యత వచ్చే లాగా చేయాలని కోరారు. అనంతరం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుతున్న పిల్లలు చిన్న పిల్లలు కాబట్టి వాళ్లను చాలా జాగ్రత్తగా వాళ్ళని ఆప్యాయంగా చూసుకుంటూ చదువు చెప్తే తప్పకుండా పాఠశాలకు మానేయకుండా ప్రతిరోఉ వస్తారని తెలిపారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ పరిధిలోనిప్రధానోపాధ్యాయులు రత్నకిరణ్, విద్యాసాగర్, ఉపాధ్యాయులు జక్కుల వెంకటేశ్వర్లు, సిఆర్‌పి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

*పెనుబల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

మండల పరిధిలోని టేకులపల్లి గ్రామ శివారు వాగు కట్ట దగ్గర కొత్త కారాయిగూడెం గ్రామానికి చెందిన కూరపాటి నాగరాజు తనకున్న స్వరాజ్ ట్రాక్టర్‌తో టేకులపల్లి వాగులో నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక నింపుకుని వస్తుండగా ఎస్సై తన సిబ్బందితో కలిసి ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్‌ను పట్టుకుని, ట్రాక్టర్ డ్రైవర్ కూరపాటి నాగరాజుపై కేసు నమోదు చేశారు.

## పినపాకలో క్షుద్రపూజల కలకలం - రూ. 3 లక్షలు దోపిడి

*తల్లాడ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పినపాక గ్రామంలో క్షుద్రపూజల పేరుతో ముగ్గురు వ్యక్తులు ఓ ఇంట్లో ఉన్న రూ. 3 లక్షలను కాజేసి పరారైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ముగ్గురు వ్యక్తులు పాత పినపాకకు చెందిన సాదం పద్మ ఇంటికి వెళ్ళి మీ ఇంట్లో క్షుద్రపూజలు చేయాలి, లేదంటే ప్రాణనష్టం జరుగుతుంది అని నమ్మబలికించి, రూ. 3 లక్షలు కాజేసి పరారవుతూ ఈ విషయం బయట చెబితే రక్తం కక్కి చనిపోతారని హెచ్చరించడంతో మూడు రోజులు మౌనంగా ఉండి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీస్‌లు క్షుద్రపూజలు పేరుతో మోసం చేసిన వ్యక్తుల ఆచూకీ కోసం పోలీస్‌లు అన్వేషిస్తున్నట్లు తెలిసింది.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

*మహాముత్తారం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల స్థాయి ప్రతిభ పోటీలను మహాముత్తారం జడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించారు. పోటీల్లో భాగంగా ఉపన్యాసం, పాటలు, పెయింటింగ్, కవిత్వం నాలుగు విభాగాల్లో మండలంలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. పాటల పోటీల్లో ములుగుపల్లి జడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన సిహెచ్ సౌజన్య, కవిత్వం విభాగంలో మహాముత్తారం జడ్పీహెచ్‌ఎస్ నుండి గణేష్, పెయింటింగ్ విభాగంలో ములుగుపల్లి జడ్పీహెచ్‌ఎస్ నుండి బి.శివ గ్రీష్మ, ఉపన్యాస పోటీల్లో మహాముత్తారం కేజీబివి నుండి టి.స్పందనలు ప్రథమ స్థానంలో నిలిచారు. వీరు జిల్లా స్థాయిలో జరిగే ప్రతిభ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల వచ్చిన ఉపాధ్యాయులు, సైన్స్ ఆఫీసర్ హెచ్ దేవ్‌సింగ్, పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కొత్తతండా గ్రామంలో ప్రారంభమైన బొడ్రాయి ప్రతిష్ట వేడుకలు



*కారేపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :*

సింగరేణి మండలం కొత్తతండా గ్రామ పంచాయితీలలో కొత్తతండా గ్రామం నందు శనివారం ఆంజనేయస్వామి విగ్రహ, ధ్వజస్థంభం, ముత్యాలమ్మ, బొడ్రాయి తల్లుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు సొసైటీ ఉపాద్యక్షుడు దారావత్ మంగీలాల్ పర్యవేక్షణలో ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ పూజారి సురేష్‌శర్మ ఆధ్వర్యంలో పురోహితులు వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు హాజరై ప్రత్యేక పూజలలో సింగరేణి వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ ఉన్నం వీరేందర్, కారేపల్లి అంత ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, నాయకులు అజ్మీర వీరన్న, తేజావత్ లాల్‌సింగ్, యువజన నాయకులు భూక్యా రాంకిషోర్ నాయక్, ధారవత్ సిసింద్రి, సురేష్, నాగు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దయాకర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

*కారేపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ నాయకులు తంబూరి దయాకర్‌రెడ్డి జన్మధిన వేడుకలను కారేపల్లిలో శనివారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి తంబూరికి జన్మధిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పొంగులేటికి చేదోడు వాదోడుగా ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్న దయాకర్‌రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్, నందరాజ్, సురేందర్, మనియార్, గోపాల్, పోలగాని శ్రీను, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, తోగర శ్రీను, భూక్యా కబీర్, సాగర్, రఘు, నర్సయ్య, రామారావు, మల్లేష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలే దొంగతనం రూ.91,500 నగదు, బంగారం చోరీ



*బోనకల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

మండల పరిధిలోని సీతానగరం గ్రామంలో మత్కాల అప్పారావు అనే వ్యక్తి ఇంట్లో పట్టపగలే చోరీ జరిగింది. అప్పారావు భార్య పొదుపు సంఘం ద్వారా తీసుకున్న రూ.21,500, మిర్చి అమ్మగా వచ్చిన రూ.70,000 తమ బీరువా లాకర్లో పెట్టుకుని వ్యవసాయ పనుల నిమిత్తం ఉదయమే చేనుకు వెళ్లారు. తిరిగి మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఇంటికి వచ్చి చూడగా తమ ఇంటి తలుపులు పగులగొట్టి బీరువా లాకరు పగులగొట్టి దానిలో దాచిని రూ. 91,500 నగదు, రెండు బంగారు చెవి దిద్దులు చోరీకి గురైనట్టు గుర్తించారు. ఇంటి యాజమాని అప్పారావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్టు తెలిపారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో చోరీలు జరుగుతుండడంతో మండల వాసులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. పోలీసులు నిఘా పెంచాలని మండల ప్రజలు కోరుతున్నారు.




# దళారుల నుండి వెల్ఫేర్ బోర్డును కాపాడండి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భవన నిర్మాణ కార్మికుల అడ్డాల వద్ద ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మె కరపత్రాలు పంపిణీ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన జనరల్ బాడీ సమావేశంలో సీఐటీయూ పట్టణ నాయకులు వై.వీ.రామారావు మాట్లాడుతూ .. సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్నటువంటి భవన నిర్మాణ కార్మికులకు రక్షణ కవచంగా ఉన్న వెల్ఫేర్ బోర్డులో దళారులు ఎక్కువయ్యారని వారిని ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయని, ఒకవైపు నిర్మాణ కార్మికులకు ఉచిత హెల్త్ క్యాంపులను మోటారు సైకిల్ ఇస్తామని పబ్బం గడుపుకున్న గత ప్రభుత్వం దళారులను ప్రోత్సహించిందని, వెల్ఫేర్ బోర్డు నిధులు కోట్ల రూపాయలను కొన్ని ప్రైవేటు సంస్థలకు బోర్డులో ఉన్న డబ్బులను కొల్లగొడుతూ మెడికల్ క్యాంపు, ట్రైనింగ్ క్యాంపులకు తరలిస్తుందని, అదేవిధంగా నిజమైన కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నిధులు నష్టపరిహారం ఇవ్వకుండా దళారులను ప్రభుత్వం ప్రోత్సహించి ఏజెంట్లను ఏర్పాటు చేసి దొంగ లెటర్లతో క్లెయిల్ చేసుకుంటున్నారని ఆరోపించారు. ఇటువంటి చర్యలను అరికట్టాలని కోరారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించకుంటే రానున్న కాలంలో కార్మిక వర్గానికి హక్కులు, రక్షణ ఉండదని, అందుకని దేశవ్యాప్త సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు వేలాది సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెయింటర్ సీనియర్ అధ్యక్షుడు ఎస్కే జాకీర్, రాడ్ బెండింగ్ సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పిట్టల రాంబాబు, ట్రెజరర్ కిషోర్, అన్నవరం, తులసి, నాగూర్, తదితరులు పాల్గొన్నారు.

## మూడు విప్లవ పార్టీల బహిరంగసభను విజయవంతం చేయండి

**-బహిరంగ సభ గోడపత్రికలను ఆవిష్కరించిన సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంద**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మూడు విప్లవ పార్టీలైన సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంద, పీసీసీ సీపీఐ (ఎం.ఎల్), ఆర్.ఐ పార్టీలు ఏకమై సీపీఐ (ఎం.ఎల్) మాస్‌లైన్ ప్రజాపందగా ఏర్పడి మార్చి 3,4,5వ తేదీలలో ఖమ్మంలో నిర్వహిస్తున్న బహిరంగ సభలను విజయవంతం చేయాలని సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంద నాయకుడు సాయన్న, వీరభద్రం పిలుపునిచ్చారు. శనివారం దుమ్ముగూడెం మండలం చిన్నఆర్లగూడెం గ్రామంలో బహిరంగ సభ వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. మూడు విప్లవ పార్టీలు కలిసి ఆలిండియా పార్టీగా ఏర్పడి దోపిడిదారులు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఈ సభకు ప్రజలు తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కొర్సా రామచిట్టి, కన్నయ్య, బుజ్జిబాబు, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి హన్మకొండ లోని ప్రగతినగర్ వాస్తవ్యులు వాకా సత్యనారాయణ, జయలలిత దంపతులు రూ.1,01,116లను విరాళంగా సమర్పించారు. శనివారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన సూపరింటెండెంట్ లింగాల సాయిబాబాకు అందజేశారు. అనంతరం అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించజేసి దేవస్థాన ఆవరణలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థాన ముఖ్య అర్చకుడు పొడిచేటి రామభద్రాచార్యులు వేదాశీర్వచనం అందజేశారు.

## అక్రమ ఇసుక లారీలు పట్టివేత

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

ఆంధ్ర రాష్ట్రం నుండి లారీలతో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని విశ్వసనీయ సమాచారం తెలుసుకున్న బూర్గంపహాడ్ ఎస్ఐ రాజ్‌కుమార్, ఏఎస్ఐ సత్యనారాయణ, సిబ్బందితో కలిసి అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక లారీలను పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు. మండలంలో అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

## నందుచెలక గ్రామానికి చేరిన సోయం వారి ఇలవేల్పులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ప్రతి మూడు సంవత్సరాలకు ఒక్కసారి గిరిజన సాంప్రదాయంగా నిర్వహిస్తున్న సోయం వారి ఇలవేల్పుల ఆదివాసీ ధర్మరక్షణయాత్ర శనివారం దుమ్ముగూడెం మండలం నందులచెలక గ్రామానికి చేరుకుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా రాష్ట్రాల ప్రతినిధులు సమన్వయంతో ఛత్తీస్‌ఘడ్‌లోని దంతెవాడ జిల్లా నుండి నాలుగవ తేదీన ఆదివాసీ ధర్మసంరక్షణ యాత్ర గడి కామరాజు ఆధ్వర్యంలో ప్రారంభం అయ్యింది. ప్రతి మూడు సంవత్సరాలకు ఒక్కసారి సోయం వారి మారేడుగట్టు ఏడు ఇలవేల్పుల పండుగ నిర్వహించడం ఆదివాసీలకు ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా నందులచెలక గ్రామానికి చెందిన యాత్రకు ఘనస్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ .. ఆదివాసీ ఇలవేల్పుల జాతర నిర్వహణకు ఐటిడిఏ ద్వారా నిధులు కేటాయించాలని, ఆదివాసీ గద్దెలపై దేవరబాలలకు వారి సిబ్బందికి ప్రతి నెల వేతనాలు ఐటిడిఏ ద్వారా అందించాలని, గ్రామసభల ద్వారా తీర్మానాలు చేసి జాతర నిర్వహణ ఏర్పాట్లు చేసుకునే విధంగా అనుమతులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఆదివాసీ సాంప్రదాయాలతో నృత్యాలు, పూజలు నిర్వహించారు. ఈ యాత్రలో ఛత్తీస్‌ఘడ్ ప్రతినిధులు నాగేష్, శుక్రం, భద్రం, దినేష్, అరవింద్, కోవరం, నరేంద్ర, విజయ, సోమ,ఠాకూర్, నందులచెలక గ్రామానికి చెందిన కోటేశ్వరరావు, పాపారావు, కామయ్య, చిట్టిబాబు, సీతమ్మ, భద్రమ్మ, గణేష్, ఏపీఎస్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు, ఆదివాసీ తెగల సమన్వయకర్త కన్నా, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## తంబూరు దయాకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా అన్నదానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::



తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తంబూరు దయాకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డిపట్ల కోటేష్, మహమ్మద్ జిందా, ధనకొండ ప్రసన్న ఆధ్వర్యంలో స్థానిక సరోజిని వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఆపదలో ఉన్న ప్రతి పేదవాడికి అప్పుడిగా, కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరి కన్నీళ్ళు తుడిచేందుకు ముందుండే వ్యక్తి దయాకర్‌రెడ్డి అని, అలాంటి వ్యక్తి నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు సరెళ్ళ వెంకటేష్, మహమ్మద్ అసద్, రామకృష్ణ, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై జర్నలిస్టులు దృష్టి పెట్టాలి

**-అక్షర సీనియర్స్ ప్రెస్ క్లబ్ సమావేశంలో వక్తలు**

**-నూతన కమిటీ అధ్యక్షులుగా జవ్వాది మురళీకృష్ణ**

**-ప్రధాన కార్యదర్శిగా పొనగంటి కృష్ణ**

చర్ల ప్రభాతవార్త:



జర్నలిస్టులు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి వార్తల ద్వారా వాటిని వెలుగులోకి తీసుకొచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సీనియర్ జర్నలిస్టులు కొంగురు రమణారావు, దొడ్డా ప్రభుదాస్‌లు అన్నారు. శనివారం చర్లలో జరిగిన అక్షర సీనియర్స్ ప్రెస్‌క్లబ్ సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. జర్నలిజంలో మెలుకువలు నేర్చుకొని తమ వార్తల ద్వారా సమాజానికి మేలు చేయాలన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో కత్తిమీద సాములా జర్నలిస్టులు పనిచేస్తున్నారని, వీరికి ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రెస్ క్లబ్ కమిటీ జర్నలిస్టుల అభివృద్ధి, సంక్షేమంపై దృష్టిపెట్టి వారి సమస్యల సాధన కోసం కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో 2024-25 సంవత్సరానికి నూతన కమిటీని ఎన్నుకున్నారు.

**-అధ్యక్షులుగా జువ్వాది మురళీకృష్ణ**

అక్షర సీనియర్స్ ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక శనివారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. గౌరవ అధ్యక్షులుగా కొంగూరు రమణారావు, దొడ్డా ప్రభుదాస్, గౌరవ సలహాదారులుగా పరుచూరి రవీంద్రబాబు, కమిటీ అధ్యక్షులుగా జవ్వాది మురళీకృష్ణ(హెచ్ఎంటీవీ), ప్రధాన కార్యదర్శిగా పొనగంటి కృష్ణ(సాక్షి రూరల్), ఉపాధ్యక్షులుగా జి.లక్ష్మణ్‌కుమార్, కొడిరెక్కల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా దొడ్డి హరినాగవర్మ, సహాయ కార్యదర్శులుగా ఎం.వీరాచారి, నర్సింహారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి.సందీప్, కన్వీనర్‌గా పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులుగా సుతారి రుషికుమార్, ఎన్.సాగర్, తోటమల్ల గోపాలరావు, జి.సురేష్ ఎన్నికైయ్యారు. నతూన కమిటీ అధ్యక్షుడు జవ్వాది మురళీకృష్ణ మాట్లాడుతూ.. జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం, అభివృద్ధి, వారి సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. వార్తలు రాయడంలో మెలుకువలు నేర్పడం కోసం సీనియర్ జర్నలిస్టుల సహకారంతో త్వరలో శిక్షణాతరగతులు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అధికారులు, రాజకీయ నాయకులు, సంఘాల వారు నూతన కమిటీకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిషోర్, రవి కిరణ్, ధోని, శ్రావణ్, భరణి తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే లక్ష్యంగా బడ్జెట్

చింతకాని, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



తెలంగాణ మూడో శాసన సభలో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన పేదల సంక్షేమం, మధ్య తరగతి ప్రజల ఆశలు తీర్చే బడ్జెట్ అని ఖమ్మం ఎఎంసి మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్‌సీనియర్ నాయకులు మడిపల్లి భాస్కర్‌గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర శాసన సభలో శనివారం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలుకు కూడా బడ్జెట్‌లో 50,000 కోట్లకు పైగా కేటాయించడం ఆనందకరమని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీల ప్రగతి కోసం సుమారు 70, 000 కోట్లు బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి బలహీన వర్గాల ప్రజల కోసం ఎంత కృషి చేస్తుందో బడ్జెట్ పెట్టిన విధానాన్ని చూస్తే అర్థం అవుతుందన్నారు. విక్రమార్క ఆదిలాబాద్ నుండి ఖమ్మం వరకు చేసిన పాదయాత్ర ద్వారా తెలుసుకున్న ప్రజల కష్టాలు తీర్చడానికి బడ్జెట్‌లో నిధులు మంజూరు చేశారని తెలిపారు. బడ్జెట్ విధానం చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన వారి జీవితాలను సంతోషంగా చూడాలనే విధానం కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అన్నివర్గాల ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించే విధంగా ఈ బడ్జెట్‌ను రూపొందించిన మల్లు భట్టి విక్రమార్కకు ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు.

## అన్ని వర్గాల ప్రజల సంక్షేమ బడ్జెట్

### -తెలంగాణ బడ్జెట్‌లో బడుగు, బలహీన వర్గాలకు లబ్ధి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం మెరుగైన బడ్జెట్‌గా ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బత్తుల శోభన్‌బాబు అన్నారు. బడ్జెట్‌లో ఇందిరమ్మ ఆరు గ్యారెంటీల కోసం 53,196 కోట్లు వెచ్చించనున్నారని, అలాగే వివిధ రకాల సంక్షేమం కోసం బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం హర్షించదగ్గ విషయమని, అభినందనీయమని వారు అన్నారు. రైతు భరోసా కింద ప్రతి ఎకరానికి రైతులకు రూ.15వేలు అందివ్వడానికి బడ్జెట్‌లో పెట్టారని, సాగు చేస్తున్న కౌలు రైతులకు కూడా మేలు జరిగేలా రూ.12వేలు ఇచ్చేందుకు బడ్జెట్‌లో పొందుపరచడం హర్షణీయమని ఆయన తెలిపారు.

## నాణ్యతతో రాజీ లేకుండా నిర్మాణాలు చేపట్టాలి

### -పునరావాస కాలనీని పరిశీలించిన ఆర్డీఓ



మల్హార్‌రావు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామ పంచాయతీ పరిధిలో ఉపరితల బొగ్గు గనుల కోసం ఇండ్లు కోల్పయిన కాపురం, తాడిచర్ల గ్రామస్థుల కోసం నిర్మిస్తున్న పునరావాస కాలనీని శనివారం భూపాలపల్లి ఆర్డీఓ రమాదేవి పరిశీలించారు. ఈసందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ..ప్రజా ప్రయోజనం కోసం భూములు, ఇండ్లు త్యాగం చేసిన ప్రజలకు మెరుగైన నాణ్యమైన పునరావాసం కల్పించాలని, నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆర్‌అండ్‌ఆర్ స్థలంలో విద్యుత్తు, రోడ్లు, డ్రైనేజీలు, నీటి సరఫరా వ్యవస్థను, భవనాలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ పి.శ్రీనివాస్, గిర్ధావరి సరిత, జెన్‌కో అధికారులు పాల్గొన్నారు.

## అయోధ్య బాలరాముడిని దర్శించుకున్న రామభక్తులు

పాలకుర్తి, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలకేంద్రంలో అయోధ్య బాలరాముడి దర్శనం ఈ జన్మలో చేసుకున్న పుణ్యం అని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ అన్నారు. రాముడి దర్శనం అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ వల్ల అయోధ్య శ్రీరాముని ట్రస్టు ఆధ్వర్యంలో కల నెరవేరిందన్నారు. పాలకురినత నియోజకవర్గం నుంచి దాదాపు 300మంది అయోధ్య శ్రీరాముని దర్శనానికి తరలివెళ్లడం జరిగిందని అక్కడి ఉత్తర్‌ప్రదేశ్ బీజేపీ యోగి ప్రభుత్వం భక్తులకోసం ముమ్మర ఏర్పాట్లు చేశారని, పేదవారు ఉన్నవారు అని కుల బేధాలు లేకుండా దర్శనం కల్పించారన్నారు.

## ఘనంగా రామాలయ ప్రతిష్టాపన వార్షికోత్సవాలు



బోనకల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో రామాలయ ప్రతిష్టాపన వార్షికోత్స వాల కార్యక్రమాన్ని భక్తులు తెల్లవారు జామున 5 గంటల నుంచి భక్తి శ్రద్ధలతో సీత సమేత రాముడికి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామంలో అదేరోజు ప్రతిష్టించిన గ్రామ దేవతలు ముత్యాలమ్మ, పెద్దమ్మ, సత్తెమ్మలకు, గ్రామ బొడ్రాయికి స్త్రీలు పెద్దఎత్తున బోనాలు ఎత్తి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయన ధర్మకర్త కిలారు రామకోటేశ్వరరావు, ఆలయ కమిటీ, పురోహితుడు మేడేపల్ల రామకోటయ్య చారి, కిలారు రవి, శ్రీనివాసచారి, ఈదర వెంకటేశ్వర్లు, పెద్దప్రోలు మురళి, సర్పంచ్ సన్నక లక్ష్మి, కిలారు పండు, ఉప సర్పంచ్ గుడ్డూరి ఉమ, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రేషన్‌కార్డు కేవైసి చేయించుకోవాలి



బోనకల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త


మండలంలోని అన్ని గ్రామాల చౌకధరల దుకాణ లబ్దిదారులు ఈకేవైసి చేయించుకోవాలని గ్రామాల్లో చాటింపు వేయించాలని పంచాయతీ కార్యదర్శులకు బోనకల్ తహసీల్దార్ పూర్ణచందర్ సూచించారు. లబ్దిదారులు ఈ కేవైసి రేపు, ఎల్లుండి చేయించుకోవాలని, ఇతర గ్రామాలు, హైదరాబాద్, ఖమ్మంలో ఉన్న వారు అక్కడే రేషన్ షాపుల్లో చేయించుకోవాలని సూచించారు. ఈ విషయాన్ని ధమకా వేయించి లబ్దిదారులను రేషన్ షాపుకు పంపించాలని సూచించారు. సంక్షేమ పథకాలన్నీ రేషన్ కార్డుకు అనుసంధానం కాబట్టి వేలిముద్రలు వేయకపోతే రేషన్ కాదని, రద్దు అవుతుందని తహసీల్దార్ తెలిపారు. పెళ్లి అయిన వారు కూడా తండ్రి కార్డులో పేరు ఉంటే ఈ కేవైసి చేయవచ్చని తెలిపారు.

## చిన్నబీరవల్లి అంగన్‌వాడీ-2 సెంటర్‌లో ఆకస్మిక తనిఖీ



బోనకల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్నబీరవల్లి గ్రామ పంచాయతీలో గల అంగన్‌వాడీ -2 సెంటర్‌ను ఐసిడిఎస్ ఏసిడిపిఓ వీరభద్రమ్మ, అంగన్‌వాడీ సూపర్ వైజర్ సుజాత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏసిడిపిఓ మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్‌లో వివిధ రకాల విషయ పరిజ్ఞాన చార్టుల నిర్వహణ చాలా బాగుందని, అంగన్‌వాడీ సెంటర్ టీచర్ మర్స కట్ల మరియమ్మ, ఆయా పద్మను అభినందించారు. అంగన్‌వాడీలో జరుగుతున్న అనేక కార్యక్రమాల గురించి లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. పిల్లల విద్యాప్రగతిని పిల్లల ద్వారా వారు నేర్చుకున్న కథలు, పాటలు, ప్రత్యక్షంగా పాడించి వారి నైపుణ్యం గమనించి అభినందించారు. రికార్డుల నిర్వహణ పరిసరాల పరిశుభ్రత మొదలగు విషయాల గురించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ -1 సెంటర్ టీచర్ ఎం.నాగలక్ష్మి, ఆయా పద్మ, అంగన్‌వాడీ లబ్దిదారులు పాల్గొన్నారు.




## 16న జరిగే సమ్మెను జయప్రదం చేయండి



బోనకల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పోరేట్, కార్మిక విధానాలకు వ్యతిరేకంగా వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 16న చేపట్టిన దేశవ్యాప్త సమ్మె మరియు గ్రామీణ భారత్ బంద్ చేయాలని నిర్ణయించాయి. భవన నిర్మాణ రంగ కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు, పేద రైతులు, వ్యవసాయ కార్మికులు విస్తృతంగా ప్రచారం చేసి ఈ సమ్మెను జయప్రదం చేయాలని వివిధ రంగాల కార్మిక నాయకులు శుక్రవారం బోనకల్‌లో ప్రచారం చేసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు బోనకల్ మండల కమిటీ కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, మాజీ వార్డు సభ్యుడు ఉప్పర శ్రీను, కార్పెంటర్ సంఘం నాయకులు వెంకటాచారి, భవన నిర్మాణ సంఘం నాయకులు ఎస్‌కె.మీరా సాహెబ్, చిన్నసైదా, మోర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## యువ కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించాలి



బోనకల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారంటీలతోపాటు ఇతర సంక్షేమ పథకాలకు యువ కుటుంబాలను దూరం చేయవద్దని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక తహసీలానదర్ కార్యాలయ సిబ్బందికి పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నూతన రేషన్ కార్డులను ఇవ్వలేదని, రేషన్ కార్డుల ఆధారంగా సంక్షేమ పథకాలను అమలు చేసేనత మండలంలో దాదాపు 7వేల యువ కుటుంబాలపైగా సంక్షేమానికి దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. పెళ్లి అయిన వారి పేర్లను ఉమ్మడి కుటుంబం నుంచి తొలగిస్తేనే అప్పటి ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను జారీ చేస్తామనడం, ఉమ్మడి కుటుంబంలో పేర్లు ఉంటే రేషన్ కార్డులు రావని చెప్పడంతో చాలామంది కొత్తగా పెళ్లయిన వారు పాత కార్డుల్లో పేర్లను తొలగించుకున్నారన్నారు. ఇపుడు కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేసే ముందు అర్హులైన వారికి రేషన్ కార్డులను జారీ చేయాలని సిపిఐ మండల సమితి విజ్ఞప్తి చేస్తుందన్నారు. దశాబ్ద కాలంలో మండలంలో 7 వేల కుటుంబాలు ఏర్పడినట్టు ప్రాథమిక సమాచారం ఉందన్నారు. సంక్షేమ పథకాల్లో వివక్షకు తావివ్వకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించాలని కోరారు. వీటితో పాటు తెలంగాణ ఉద్యమకారులను ఎఫ్ఐఆర్‌లతో సంబంధం లేకుండా గుర్తించాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, గుడెద శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## జూలూరుపాడుకు బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలి



చుంచుపల్లి, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:
చంద్రుగొండ - జూలూరుపాడు మండలాల మధ్య ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్దరించాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మహిళలు శనివారం నిరసన వ్యక్తం చేశారు. రెండు మండలాల మధ్య అనేక గ్రామాలు ఉన్నాయని, గతంలో నడిచిన బస్సు సర్వీసును సత్వరమే అధికారులు పునరుద్దరించాలని సీపీఎం పార్టీ జిల్లా నాయకుడు కొండపల్లి శ్రీధర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయిరాజా, పెద్దిని వేణు, ఎస్కే జైతూన్‌బేగం, అబ్దుల్ రెహమాన్, విప్పర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలు అమలు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

పాల్వంచ, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:
కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు చేయడమే ప్రధాన లక్ష్యంగా సంక్షేమానికి పెద్దపీట వేసి బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందని కాంగ్రెస్ పాల్వంచ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు అన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ జనరంజకంగా ఉందని ధన్యవాదాలు తెలిపారు. అన్ని వర్గాలకు ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు.

## ఘనంగా దయాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కొత్తగూడెం, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాన్వాయ్ కార్యాలయం ఇంచార్జి తుంబూరి దయాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం రామవరం 9వ వార్డు రామవరంలో ఘనంగా జరిగాయి. తెలంగాణ ఉద్యమకారుడు బత్తిని రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు దొమేనమటి రవికాంత్‌లు పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. అనంతరం వారు మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి అభిమానులుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కీలకంగా పనిచేసే పార్టీ గెలుపు కోసం కృషి చేశామని అన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజు, ఐలయ్య, సందీప్, పెద్దిరాజు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన టీటీఎఫ్ నాయకులు



కొత్తగూడెం, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:
బంజారాల ఆరాధ్యదైవం సంత్‌శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఈ నెల 15వ తేదీన సెలవు ప్రకటన చేశారని, సీఎం ఆదేశాల మేరకు జిల్లాలో సెలవు ప్రకటించి వేడుకల్లో పాల్గొనాలని టీటీఎఫ్ నాయకులు ఆహ్వానం పలికారు. కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల, ఏవో బానోత్ గన్యా నాయక్, డీఈవో వెంకటేశ్వరచారిలను కలిసి ఈ వేడుకల్లో పాల్గొనాలని కోరారు. బంజారా ఉపాధ్యాయులందరికీ ఓడీ అనుమతి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు బానోత్ రాములు నాయక్, భూక్యా మోహన్ రాథోడ్, సపావత్ బాలకృష్ణ చౌహాన్, జాటోత్ భాస్కర్‌లు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రజలను తీవ్ర నిరాశ పర్చింది: కామేష్

కొత్తగూడెం, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:



రాష్ట్రంలో ప్రజాపాలన అబాసుపాలైంది. కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజలు తీవ్ర నిరాశ నిస్పృహలతో ఉన్నారు. గత ప్రభుత్వ పాలనకు ప్రస్తుత కాంగ్రెస్ పాలనకు తేడా లేకుండా పోయింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన హామీలు కూడా ఒక కారణం. ఆరు గ్యారెంటీల అమలు విషయంలో ప్రజలకు స్పష్టత ఇవ్వలేకపోయారు. రైతులకు బడ్జెట్‌లో నామమాత్రపు కేటాయింపులు ఉన్నాయి. వ్యవసాయ రంగానికి రూ.19,746 కోట్లుగా పెట్టారు. వీటిలో జీతాలకే రూ. 3 వేల కోట్లు పోతాయి. మిగిలిన రూ.16 వేల కోట్లతో రైతులకు ఇచ్చిన హామీలను ఎలా అమలు చేస్తారు. కోటి 50 లక్షల ఎకరాల భూమికి రైతుభరోసా రూ.22,500 కోట్లు కావాలి. డిసెంబర్ 9న రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని మాట తప్పారు. రూ.2 లక్షల రుణమాఫీకి రూ.40 వేల కోట్లు అవసరం. కానీ బడ్జెట్‌లో పైసా కేటాయించలేదు.

## ప్రజాహిత అంశాలకు బడ్జెట్ కేటాయింపు జరపడం హర్షణీయం

కొత్తగూడెం, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:



ప్రజల ఆశలు, ఆకాంక్షలు అనుగుణంగానే రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులు జరిగాయని, ప్రజాహిత అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం హర్షణీయమని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అసెంబ్లీలో పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి భట్టి విక్రమార్క శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఆయన స్పందించారు. విద్య, వైద్యం, గృహవసతి విద్యుత్ లాంటి ప్రధాన అంశాలకు పెద్ద మొత్తంలో కేటాయింపులు జరిపారని అన్నారు. ప్రజాపాలన అందిస్తారని నమ్మకంతోనే ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని ఆ నమ్మకానికి అనుగుణంగా కేటాయింపులు జరిపినప్పటికీ నిధుల విడుదలలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. టీపీఎస్‌సీకి రూ.40 కోట్లు కేటాయించడం నిరుద్యోగులకు కొంత ఊరట కలిగించే అంశం అని అన్నారు.

## ప్రభుత్వ బడ్జెట్ విద్యారంగ సంక్షోభాన్ని గాలికి వదిలేసింది

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:



రాష్ట్ర విద్యారంగం పెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సందర్భంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆశాజనకంగా లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ అభిప్రాయ పడింది. రాష్ట్ర బడ్జెట్‌లో రూ.21,389 కోట్లు విద్యారంగానికి కేటాయించారు. రూ.500 కోట్ల నూతన ప్రభుత్వ పాఠశాలల ఏర్పాటుకు, రూ.500 కోట్ల ప్రభుత్వ యూనివర్సిటీల నిర్వహణకు, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ పాఠశాలలకు సొంత భవనాలకు రూ.1546 కోట్లు వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ, రూ.వెయ్యి కోట్లను సాంఘిక సంక్షేమశాఖ, రూ.250 కోట్లను గిరిజన సంక్షేమ పాఠశాలల నూతన భవనాల ఏర్పాటు కోసం కేటాయించారు. శాఖల వారీగా నూతన భవనాల నిర్మాణం కోసం కేటాయించిన మొత్తం ఏ మాత్రం సరిపోదు. ఈ బడ్జెట్‌తో అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ పాఠశాలలకు సొంత భవనాల నిర్మాణం కల నెరవేరదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రాష్ట్ర విద్యారంగంలో నెలకొన్న సంక్షోభాన్ని గాలికి వదిలేసిందని ఆరోపించారు.

### మాజీ ప్రధాని పీవీకి భారతరత్న రావడం హర్షణీయం

కొత్తగూడెం, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:



తెలంగాణ ముద్దుబిడ్డ, బహుబాషా కోవిదుడు, దేశ ఆర్థిక సంస్కరణలకు పునాదివేసిన స్వర్గీయ భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న అవార్డును ప్రకటించడం పట్ల జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో రంగాకిరణ్ హర్షం వ్యక్తం చేశారు. పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆయనను భారతరత్న అవార్డుకు ఎంపిక చేయడం పట్ల ప్రధాని మోదీకి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతలచెర్వు శ్రీనివాసరావు, పైడిపాటి రవీందర్, కొమ్ము వంశీ, ఆదిమొల రాములు, సలీం, అఖిల్, ప్రదీప్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, సాయి వికాస్, నిఖిల్‌యాదవ్‌లు పాల్గొన్నారు.




## ఆటోడ్రైవర్ కుటుంబానికి చేయూత



లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:
మండలంలోని హమాలీకాలనీలో నివాసం ఉండే కారింగుల రాజు (33) ఆటో నడుపుతూ జీవనం సాగించేవాడు. ఇటీవల పని ఒత్తిడి వల్ల గుండెపోటుతో మరణించారు. అతని భార్య ఉష, ఇద్దరు పిల్లలు వర్షిత, హరిణిలతో కాలనీలో ఉంటున్నారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో వారు దిక్కుతోచని స్థితిలో దీనంగా ఉంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెసన్ అసోసియేషన్ తెలంగాణ (మెపా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ సాయం చేసేందుకు ముందుకొచ్చారు. మెపా దోనర్ల సహకారంతో రూ.57 వేల నగదును జమ చేశారు. ఈ సొమ్మును ఆడపిల్లల పేరు మీద పోస్టాఫీస్‌లో ఫిక్సుడ్ డిపాజిట్ చేయించారు. ఇందులో భాగంగా శుక్రవారం రాత్రి పోస్టాఫీస్ పాస్‌బుక్‌లను మృతుడి భార్య, కుటుంబ సభ్యులకు మెపా నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో నీరటి రాజు, దండు చిరంజీవి, నాయిని రాజేష్, గొలుసు స్వప్న, నవీన్, పెండ్యాల కృష్ణ, చెలకలపల్లి శివ, వీరస్వామి, ఈర్ల రమేష్, రజిత, సుధ, బోందమ్మ, రమ, లక్ష్మీ, మృతుడి తల్లిదండ్రులు సమ్మయ్య, కౌసల్య, కార్తీక్, గౌతమి, సైదు, లక్ష్మీ, సుజాత, ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు బ్యాడ్జీలు, పుస్తకాలు అందజేత



లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:
మండలంలోని రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో తొలిమెట్టు పిల్లల కోసం కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు బ్యాడ్జీలు, పుస్తకాలను ప్రిన్సిపల్ హవీలా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలకోసం తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ప్రతీ శనివారం తమ గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలకు వెళ్లి చదువులో వెనుకబడిన విద్యార్థులకు బోధిస్తున్నందుకు వలంటీర్లను అభినందించారు. ప్రతీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. డీఈవో వెంకటేశ్వరచారి మాట్లాడుతూ... విద్యార్థులు దీనిద్వారా ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టుల్లో ప్రావీణ్యత పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేశ్వర్లు, పూర్ణచందర్, సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రజా ప్రభుత్వ బడ్జెట్ హైలెట్: తోట దేవీప్రసన్న

కొత్తగూడెం, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:



ప్రజా ప్రభుత్వం తెలంగాణ సమాజ మార్పును కోరుకున్నది సమానత్వమే ప్రభుత్వ లక్ష్యంగా బడ్జెట్ ప్రవేశపెట్టింది. 2024 ఓటాన్ అకౌంట్ బడ్జెట్ రూ.2,75,891 కోట్లుగా అని, ఆరు గ్యారెంటీల కోసం రూ.53 వేల 196 కోట్ల అంచనా బడ్జెట్‌తో పాటు అన్ని రంగాలకు, అన్ని వర్గాలకు సమన్యాయం జరిగే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. ఇది నిజంగా హైలెట్ ఎక్స్ట్రార్డినరీ బడ్జెట్ అని హర్షం వ్యక్తం చేశారు.

## న్యాయం కోరుతూ భూ బాధితుల నిరసన

తరిగొప్పుల, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :



అక్రమ పట్టా పొందిన వ్యక్తిపై చరయలు తీసుకోవాలని కోరుతూ మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామానికిచెందిన పలువురు రైతులు శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. తమ పూర్వీకులు 1985లో అబ్దుల్‌నాగారం శివారులో సర్వే నంబర్ 146లో 5.11గుంటల భూమిని గ్రామానికిచెందిన బోగ గౌరమ్మ వద్ద కొనుగోలు చేయడం జరిగిందని అట్టి భూమిని అద గ్రామానికిచెందిన భాషబోయిన రమేష్ తప్పుడు పత్రాలతో భూమి హక్కులు పొందాడని ఆరోపించారు. ఈ విషయమై ప్రజావాణిలో వినతిపత్రం అందచేశామని, రెవెన్యూ జిల్లా అధికారులు చొరవ తీసుకుని తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు. నిరసన తెలిపిన వారిలో కావటి సిద్దిమల్లు, వెంకటసిద్దులు, రాజు, బొల్లెవేని సిద్దయ్య, కావటి కనకయ్య పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండించాలి

జనగామ టౌన్, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :




అక్రమ అరెస్టులను ఖండించాలని బీజేపీ ఎస్టీ మోర్చ నాయకులు తెలిపారు. శనివారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉండగా ముందస్తుగా బీజేపీ ఎస్టీ మోర్చ నాయకులను పోలీసులు అరెస్టుచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవ్యం సద్గురు సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతిని ఈనెల 15న ప్రభుత్వ సెలవుదినంగా వెంటనే ప్రకటించాలని, భాగ్యనగరం నడిబొడ్డున 108అడుగుల సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ప్రభుతం ప్రతిష్ఠించాలని గత పదిరోజుల నుంచి సీఎంను కలిసి వినతిపత్రం అందచేసేందుకు ఎన్ని ప్రయత్నాలుచేసిన సీఎం కార్యాలయ సిబ్బంది అనుమతి ఇవ్వకపోవడంతో అసెంబ్లీ జరుగుతున్న సందర్భంగా రాష్ట్రపార్టీ పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉండగా ముందస్తుగా బీజేపీ ఎస్టీ మోర్చ నాయ కులను పోలీసులు అరెస్టు చేశారు. గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షులు బానోతు రామకోటి నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర ఎల్లయ్య, పట్టణ అధ్యక్షులు తిరుపతి, మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్‌లను అరెస్టుచేశారు.

## ఎంఎల్‌పీఐ రెడ్‌ఫ్లాగ్ 3వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

పాలకుర్తి,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :



నేడు మార్క్సిస్ట్ లెనినిస్టు పార్టీ ఆఫ్ ఇండియా రెడ్‌ఫ్లాగ్ తెలంగాణ 3వ రాష్ట్ర మహాసభలు హైదరా బాద్‌లోని సుందరయ్య భవన్‌లో జరుగుతున్నాయని, జిల్లాలోని పార్టీ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలోపాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని రెడ్‌ఫ్లాగ్ జనగామ జిల్లాకార్యదర్శి మాన్యపు భుజేందర్ తెలిపారు. ఈ మహాస భలకు జాతీయ కార్యదర్శి ఎమ్మెస్ జయకుమార్, కేంద్ర కమిటీ సభ్యులు మరీదు ప్రసాద్‌బాబు, ఏపీ రాష్ట్ర కార్యదర్శి, బసవ లింగప్ప కర్ణాటక రాష్ట్ర కార్యదర్శి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని రాష్ట్ర మహాసభల పార్టీ నిర్మాణం, నూతన కమిటీ ఎన్నిక జరగనున్నదని తెలిపారు.

## ఆరు గ్యారంటీల సర్వేను పరిశీలించిన కాంగ్రెస్ శ్రేణులు

తరిగొప్పుల, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని అక్కరాజుపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ఆరుగ్యారంటీలలోని 500 గ్యాస్‌సిలిండర్ కోసం అధికారులు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను, గ్రామపరిశుభ్రతలో భాగంగా వాటర్ ట్యాంకుల క్లీనింగ్‌పనులను కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు జొన్నగోని నర్సింహులుగౌడ్ ఆధ్వర్యంలో శనివారం పర్యటించారు. ఎంపీడీవో ఆలేటి దేవేందర్‌రెడినడ, కాంగ్రెస్‌పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు సురేష్, కోశాధికారి గొలుసుల రాజు, యూత్ అధ్యక్షుడు చిరంజీవి, కాంగ్రెస్ నాయకులు పలుచని రమేష్‌గౌడ్, గోరంతల వీరన్న, గాలి ఐలయ్య, రమేష్‌కుమార్, గాలయ్య, వెంకటస్వామి, శేఖర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ గ్రామ కమిటీల ఎన్నిక

బచ్చన్నపేట, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :



జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలంలోని నక్కవాని గూడెం, ఇటుకాలపల్లి, నారాయణపురం గ్రామాలలో గ్రామ కమిటీలు వేశారు. నక్కవాని గూడెం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బోడపట్ల ఐలయ్య, ఉపాధ్యక్షులుగా గోదాల బాబు, బొట్టుసత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా కొయ్యడ శ్రీనివాస్, కార్యదర్శులుగా గుండెని శ్రీనివాస్, గోదల పరుశరాములు, కోశాధికారిగా కామెడి నర్సిరెడ్డి, సోషల్ మీడియా తుపాకుల దుర్గేష్, కార్యవర్గ సభ్యులుగా తుర్కపల్లి నర్సింగరావు, గోదల సంపత్, బైరగోని రాజు, పంబాల సిద్దులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా బొట్టు అనిల్‌కుమార్, ఉపాధ్యక్షులుగా బైరగోని వెంకటేష్, అరాకుల రక్షన్, ప్రధాన కార్యదర్శిగా బొట్టు కరుణాకర్, కార్యదర్శులుగా పయ్యావుల సాయికుమార్, పంబాల ప్రవీణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**– ఇటుకాలపల్లి నూతన కమిటీ..:**

ఇటుకాలపల్లి గ్రామశాఖ అధ్యక్షునిగా మ్యాక కిష్టయ్య, ఉపాధ్యక్షులుగా దూదిపాల రాజురెడ్డి, ఎండి.మౌలానా, ప్రధాన కార్యదర్శిగా జేరిపోతుల రాజు, కార్యదర్శిగా కుడికాల మల్లేశం, పిట్టల రమేష్, కోశాధికారిగా బోడ శ్రీనివాస్, యూత్ కమిటీ అధ్యక్షులుగా జేరిపోతుల బాబు, ప్రధాన కార్యదర్శిగా నాగమల్ల స్వామి, మహిళా కమిటీ అధ్యక్షురాలుగా దూడల పద్మ, ఉపాధ్యక్షులుగా నేరెళ్లసత్తవ్వ, ప్రధాన కర్యాదర్శిగా తలారి లచ్చవ్వ ఎన్నికయ్యారు.

**– నారాయణపురం నూతన కమిటీ..:**

నారాయణపురం గ్రామశాఖ అధ్యక్షునిగా పరిదె శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా బండ్ల ఉపచారి, జంగిటి సుధాకర్, కంద్రాజు పరశురాములు, మాసాపేట అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొండం పరశురాములు, కార్యదర్శులుగా పరిదె శ్రీకాంత్, ఇండ్ల రాములు, కోశాధికారిగా పుచుల కనకయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు అల్వాల ఎల్లయ్య, నిడిగొండ శ్రీనివాస్, నూకల బాల్‌రెడ్డి, నల్లగోని బాలకిషన్, ఆరగొండ పరుశరాములు, బొమ్మర్ల వేణు వందన, ఈదులకంటి వెంకట్‌రెడ్డి, రామిని మదన్‌మోహన్, బందారం క్రాంతికుమార్, బండకింది హరిబాబు, జిల్లెల్ల దయాకర్‌రెడ్డి, గాలి కృష్ణ, జంగిటి నరేష్, చెరుకూరి శ్రీనవాస్, సద్దులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందచేత



బచ్చన్నపేట, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :

బచ్చున్నపేట ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని కట్కూరు గ్రామవాసి తమ్మడి శ్రీకాంత్ బ్రెయిన్‌లో బ్లడ్ క్లాట్ అయి అనారోగ్యానికి గురైనందున ఆయన చికిత్స నిమిత్తం యూనియన్ తరుపున రూ.16వేలు నగదును అందచేశారు. ఈకార్యక్రమంలో మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు సూత్రమే రమేష్, నీల కుమారస్వామి, మచ్చ సతీష్‌కుమార్, రాపల్లి శాంతయ్య, రాపల్లి సదానందం, రాపెల్లి శివ, కుందారపు దశరథ, గంగరబోయిన నరేష్, నరసింహులు, పవన్, దూడం మహేశ్, గొల్లపల్లి సిద్దేశ్వర్, రాపల్లి ప్రసాద్, తాడిచెట్టు భాస్కర్, తమ్మడి రజనీకాంత్, ఎలికట్టె రాజు, గంగరబోయిన నరేష్, గంగర బోయిన పవన్, కర్రె నరేష్, బేతి సంతోష్, నర్సింహులు, స్వామి, గణేష్, ప్రసాద్, పవన్, రాము, ఉల్లెంగుల వెంకటేశ్వర్లు, ఎర్రోజు కృష్ణమోహన్, దాసు తదితరులు పాల్గొన్నారు.




## పేద మహిళకు కుట్టుమిషన్ అందజేత



పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:

మండల పరిధిలోని కిన్నెరసాని గ్రామానికి చెందిన పేద వితంతు మహిళలకు జిగ్‌జాగ్ కుట్టు మిషన్ పంపిణీ చేశారు. శనివారం బాపూజీ నగర్‌కు చెందని యేసు కరుణాసువారనత మందిరం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రూ.10 వేల విలువ చేసే జిగ్‌జాగ్ కుట్టు మిషన్‌ను పేద మహిళ నిర్మలకు సంస్థ అధ్యక్షుడు ప్రభుదాస్, చర్చి ఫాదర్ సురేష్‌లు ఆధ్వర్యంలో అందించారు. కుట్టుమిషన్‌ను సద్వినియోగం చేసుకొని కుటుంబ ఆర్థిక స్థలం మన దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యర్రకమంలో కొండే రవి, సురేష్, కిరణ్, మధు, విజయ్, కాటయ్య, బబ్లు పాల్గొన్నారు.

## పంచాయతీల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలి

### ప్రత్యేక పారిశుధ్య పనులు పరిశీలించిన ఎంపిఓ



పినపాక, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల పరిధిలోని గ్రామ పంచాయతీల్లో పంచాయతీ అధికారులు ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య పనులను మండల పంచాయతీ అధికారి కె.వెంకటేశ్వరరావు శనివారం పరిశీలించారు. బోటిగూడెం, భూపాలపట్నం, పినపాక, జానంపేట, దుగినేపల్లి గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను ఎంపిఓ వెంకటేశ్వరరావు పరిశీలించారు. భూపాలపట్నం పంచాయతీకి మంజూరైన నూతన భవన నిర్మాణ స్థలానికి పిఆర్ ఏఈ రైనాల్డ్ దాస్‌తో పరిశీలించి అనంతరం మార్కింగ్ ఇవ్వడం జరిగింది. పంచాయతీల్లో ప్రజలకు వేసవి కాలంలో తాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక కార్యదర్శులను ఆదేశించారు. వలస ఆదివాసీ గ్రామమైన సుందరయ్య నగర్‌లోని ఆదివాసీలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు ఎంపిఓ దృష్టికి తీసుకు వచ్చారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానిక కార్యదర్శిని ఆదేశించారు. దుగినేపల్లిలో లోలెవల్ లో నిర్మించిన చప్టాను పరిశీలించి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించారు. ప్రమాదాలు జరగకుండా మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. స్థానిక అంగన్‌వాడీని పరిశీలించి పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తాగునీటి సమస్య ఉందని ప్రజలు తెలపడంతో వెంటనే పరిష్కరించాలని కార్యదర్శిని ఆదేశించారు. ఎల్చిరెడ్డిపల్లిలోని పాఠశాలలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకు రావాలని పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు నాగిని, అశోక్, అనూష, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఏరియాలో ముగిసిన మల్టీ డిపార్ట్‌మెంట్ టీం సభ్యుల సమావేశం

కొత్తగూడెం, ఫిబ్రవరి 10 – ప్రభాతవార్త:

కొత్తగూడెం ఏరియాలోని డిపార్ట్‌మెంట్స్, జీఎం ఆఫీస్‌లో మల్టీ డిపార్ట్‌మెంట్ టీం సభ్యుల సమావేశం చివరి రోజు డిపార్ట్‌మెంట్లు, జీఎం కార్యాలయంలో జరిగింది. సీఎండీ బలరాం ఆదేశాల మేరకు ఏరియా జీఎం శాలెంరాజు సూచనలతో ఈ సమావేశాలు ఈ నెల 5 నుంచి 10 వ తేదీ వరకు జరిగాయి. సింగరేణిలో రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిపై అవగాహన కలిపించారు. మ సంస్థ, మన గని, మన బాధ్యతలను వివరించే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా సంస్థ స్థితిగతులను తెలుసుకునేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం జీవీ కోటిరెడ్డి, ఏజీఎం ఫైనాన్స్ హనా సుమలత, డీజీఎం యోహాన్, శివకేశవరావు పాల్గొన్నారు.



## దేశవ్యాప్త సమ్మెలో సింగరేణీ కార్మికులు భాగస్వాములు కావాలి

### -మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10 :

ఈ నెల 16న కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా తలపెట్టిన సమ్మెలో సింగరేణి కార్మిక వర్గం భాగస్వామ్యమై సమ్మెను విజయవంతం చేయాలని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన శనివారం స్థానిక యూనియన్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. అన్ని ఉద్యోగ సంఘాలు, ట్రేడ్ యూనియన్లు ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెకు పిలుపు ఇచ్చాయని అందులో భాగంగానే ఏఐటీయూసీ పిలుపు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సింగరేణి డైరెక్టర్ (పా)కు సమ్మె నోటీసు అందజేసినట్లు సింగరేణి కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రాష్ట్ర బడ్జెట్ జనరంజకం: కొత్వాల

పాల్వంచ, ఫిబ్రవరి 10 – ప్రభాతవార్త:



2024-25 సంవత్సరానికి ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క శనివారం ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ జనరంజకం అని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. అసెంబ్లీలో ప్రకటించిన రాష్ట్ర బడ్జెట్‌పై కొత్వాల స్పందిస్తూ మొత్తం ప్రవేశపెట్టిన 2,73,891 కోట్లలో ఆరు గ్యారెంటీల అమలు కోసం అత్యధికంగా రూ.53,196 కోట్లు కేటాయించడం ఎన్నికల వాగ్దానాల అమలులో ప్రభుత్వ చిత్తశుద్ధి తెలియజేస్తుందన్నారు. వ్యవసాయ శాఖకు రూ.19,746 కోట్లు కేటాయించి రైతాంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి గల శ్రద్ధను తెలియజేస్తుందని కొత్వాల అన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం కోసం, పంచాయతీరాజ్ శాఖకు, పురపాలక శాఖకు అధిక నిధులు కేటాయించడం హర్షించదగ్గ విషయమని కొత్వాల అన్నారు.

## రాష్ట్రసబ్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ ఓవరాల్ ఛాంపియన్‌గా ఆదిలాబాద్ జిల్లా



కొత్తగూడెం స్పోర్ట్స్, ఫిబ్రవరి 10 – ప్రభాతవార్త:

జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో జరిగిన రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలు శనివారం జరిగాయి. రాష్ట్ర జనరల్ సెక్రటరీ సారంగపాణి ఒలంపిక్ జెండా ఊపి ప్రారంభించారు. 33 జిల్లాల నుంచి 800 అథ్లెట్లు పాల్గొన్నారని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. దేశ ప్రతిష్టను నిలబెట్టేది క్రీడాకారులు అని తెలిపారు. జిల్లా సీపీఐ కార్యదర్శి సాబీర్‌పాషా మాట్లాడుతూ... ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో నిర్వహించడం ద్వారా కార్మిక ప్రాంత క్రీడాకారులు స్ఫూర్తి పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టపు రాధాకృష్ణ, మహిధర్, హనుమంతరావు, రాజేంద్రప్రసాద్, మాజీ ఎంపీపీ సలిగంటి శ్రీనివాసరావు, తాండ్ర నాగబాబు, రాము, మల్లికార్జున్‌రావులు పాల్గొన్నారు.



## సమత జడ్జిమెంట్ అమలు చేయాలి

### -మణుగూరు ఏరియా జీఎంకు ఆదివాసేన వినతి



మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10 :

సమత జడ్జిమెంట్ అమలు చేయాలని కోరుతూ మణుగూరు మండల ఆదివాసీ సేన ఆధ్వర్యంలో శనివారం సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణిలో భూ నిర్వాసితులకు, ప్రభావిత ప్రాంత ఆదివాసీ యువకులకు ఉపాధి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వజ్జ జ్యోతిబసు, సోడె రవికుమార్, పూనెం నాగరాజు, గన్నెబోయిన ముత్తయ్య, సోడె సమ్మయ్య, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా సామూహిక కుంకుమ పూజలు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

సాయి గణేష్ నగర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్యవైశ్యకుల దేవత శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా శాంతినగర్ శ్రీ కోదండ సీతారామ ఆలయ ప్రాంగణం నందు సాయంత్రం 5:30 గంటలకు మహిళలచే సామూహిక కుంకుమ పూజలు నిర్వహించబడునని, కావున సభ్యులు అందరూ వారికి సంబంధించిన మహిళలను ఈ కార్యక్రమానికి పంగలరని, మీరు అందరూ కూడా ఈ కుంకుమ పూజా కార్యక్రమానికి హాజరు అయి అమ్మవారి ఆశీస్సులు పొందగలరని క్లబ్ వారు శనివారం ఒక ప్రకటన ద్వారా కోరారు. ఈ కుంకుమ పూజ కార్యక్రమంలో వేద విజ్ఞాన సమితి హైదరాబాద్ వారు పాల్గొన్న వారికి 46 పేజీలున్న లలిత సహస్రనామం పుస్తకాలు ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో వేద విజ్ఞాన సమితి ఖమ్మం కుటుంబ సభ్యులు విచేయుచున్నారు. ఈ సందర్భంగా వారికి సాయి గణేష్ వాసవి క్లబ్ తరపున స్వాగతం తెలుపుతూ, హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## దేశఖ్యాతిని అంతర్జాతీయగా చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి పీవీ



పాల్వంచ, ఫిబ్రవరి 10 – ప్రభాతవార్త:

భారతదేశ ఖ్యాతిని దేశ విదేశాల్లో చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి పీవీ అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మాజీ ప్రధాని పాములపర్తి వెంకట్ నరసింహారావుకు భారత ప్రభుత్వం దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న ప్రకటించడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం పాల్వంచ మండలంలోని జగన్నాథపురం గ్రామంలో మండల కాంగ్రెస్ నాయకులు పీవీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు జాలె జానకీరెడ్డి, యర్రంశెట్టి ముత్త య్య, నందా నాయక్, కొండం వెంకన్న, బాలినేని నాగేశ్వరరావు, బానోత్ అనీత, గంధం పెద్దరామయ్య, బాదర్ల జోషి కుమార్, గంధం నరసింహారావు, శాంతి వర్ధన్, దా రా చిరంజీవి, సామినేని వెంక న్న, బానోత్ బాలాజీ, కామాచారీ, లోక్యా, దయా కర్‌రెడ్డి, సత్తిరెడ్డి, లక్ష్మా పాల్గొన్నారు.

## 16న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి

### -మణుగూరు మండల ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు



మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10 :

ఈ నెల 16న కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని మణుగూరు మండల ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు రాయల భిక్షం, జి.వెంకటేశ్వర్లు కోరారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక విధానాలతోపాటు కార్మిక చట్టాలను పూర్తిగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ కార్మిక హక్కులు తుంగలో తొక్కుతుందన్నారు. ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మె జయప్రదానికి అన్ని వర్గాల ప్రజలు, కార్మిక వర్గం సహకరించాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఆదర్ల సురేందర్, కొత్తపల్లి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## రేపు మధిరలో ప్రజావాణి

ఖమ్మం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :



ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా వాణి కార్య క్రమంలో భాగంగా రేపటి ప్రజావాణి కార్యక్రమాన్ని ( ఈ నెల 12న సోమవారం) మధిర పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు గమనించి ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# క్రీడలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపుతాయి

## జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కొండపల్లి శ్రీరామ్

## ఆకట్టుకున్న స్మార్ట్ కిడ్జ్ విద్యార్థుల నృత్యాలు, క్రీడలు




**ఖమ్మం విద్యావిభాగం,ఫిబ్రవరి 10, ప్రభాతవార్త ః**

క్రీడా సంబురాలు విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపి నిత్యం చురుకుగా ఉంచుతాయని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కొండపల్లి శ్రీరామ్ శనివారం తెలిపారు. స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల క్రీడా ప్రాంగణంలో స్మార్ట్ కిడ్జ్ పాఠశాల క్రీడా సంబురాల బహుమతి ప్రధానోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కొండపల్లి శ్రీరామ్ మాట్లాడుతూ.... విద్యార్థులు చదువుల్లో చురుకుగా ఉండడానికి క్రీడలు దోహదపడుతున్నాయని తెలిపారు. అనంతరం విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించేలా ప్రోత్సహించాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుకే పరిమితం చేయకుండా క్రీడా, సాంస్కృతిక అంశాల్లోనూ ప్రోత్సహించాలని తెలిపారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ప్రతి సంవత్సరం స్పోర్ట్స్ మీట్ పెట్టి క్రీడల్లో ప్రోత్సహించడం అభినందనీయమని శ్రీరామ్ పేర్కొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ.... విద్యార్థులను చదువుకే పరిమితం చేయకుండా వారిలోని జిజ్ఞాసను పెంచేందుకు క్రీడా, సాంస్కృతిక, వైజ్ఞానిక, అంశాల్లో తర్ఫీదిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాలన, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. సభ అనంతరం క్రీడా పోటీల్లో విజేతలకు ముఖ్య అతిథి కొండపల్లి శ్రీరామ్ బహుమతి ప్రదానంచేశారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ అలరించాయి.








## 20న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్

**ఖమ్మం,ఫిబ్రవరి 10, ప్రభాతవార్త ః**

ఈ నెల 12న జరుప తలపెట్టిన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని (నేషనల్ డివార్మింగ్ డే) ఈ నెల 20న మంగళవారం చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదే విధంగా ఈ నెల 27న మాప్ అప్ డే నిర్వహించనున్నట్లు ఆయన అన్నారు. అనంతరం సంబంధిత అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఐటిడిఏ పనికిరాని సామాన్ల వేలంపాటు ప్రక్రియ సమాప్తి

### -ఏపీవో డేవిడ్‌రాజ్

**భద్రాచలం ప్రభాతవార్త:**



సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలం నందు పనికిరాని పాత సామాన్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఆదేశాను సారం, కమిటీ సభ్యుల సమక్షంలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా, వేలంపాటలో ఎక్కువ శాతం పైకం కోడ్ చేసిన వారికి కిలోల చొప్పున కొనుగోలు చేయుటకు, అప్పగించడం జరిగిందని సహాయ ప్రాజెక్టు అధికారి(జనరల్) డేవిడ్ రాజ్ అన్నారు. టెండర్ దాఖలు చేసిన పదిమంది ఏజెన్సీదారుల సమక్షంలో టెండర్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, వీటిలో ఇనుము కిలో రూ.55, ప్లాస్టిక్ 25, చెక్క సామానులు రూ.3 చొప్పున ఖమ్మంకు చెందిన పాషా వేలం పాటలో పైన చూపిన రేట్ల ప్రకారం పాడటం జరిగిందని, మొత్తం పదిమంది పాల్గొనగా మిగతా 9 మంది తక్కువ కోడ్ చేసినందున వారిని ఈ వేలం పాట నుండి మినహాయించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఐటీడీఏ పరిపాలన అధికారి భీమ్, ఆర్‌సిఓ గురుకులం వెంకటేశ్వరరాజు, ఏసీఎంఓ రమణయ్య, ఏటీడీఓ నరసింహారావు, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, డిటిఆర్ఓ ఎఫ్ఆర్ శ్రీనివాస్, ఐటీడీఏ కార్యాలయం సిబ్బంది డిఎస్ఓ ప్రభాకర్ రావు, రాందాస్, కరీం, రాంకుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట

### -గోదావరికి అక్రమంగా వేసిన ర్యాంపు తొలగింపు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



గోదావరి నది వద్ద అక్రమ ర్యాంపును తయారు చేసి ఇసుకను తంలిస్తున్న ఇసుక దందాకు దుమ్ముగూడెం రెవెన్యూ అధికారులు శనివారం అడ్డుకట్ట వేశారు. దుమ్ముగూడెం తహసిల్దార్ పీ.చంద్రశేఖర్ ఆదేశాలతో ఆర్ఐ ఆదినారాయణ తన సిబ్బందితో కలిసి లక్ష్మీనగరం నుండి గోదావరికి వెళ్ళే రహదారి గోదావరి సమీపంలో ఉన్న ఇసుక ర్యాంపుకు జేసీబీ సహాయంతో ట్రెంచ్‌ను నిర్వహించారు. గత కొన్ని రోజులుగా కొంతమంది ట్రాక్టర్ యజమానులు లక్ష్మీనగరం గ్రామశివారు నుండి గోదావరికి వెళ్ళే మార్గం వద్ద గోదావరి నది సమీపంలో ర్యాంపును తయారు చేసి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే ఆరోపణలు రావడంతో దుమ్ముగూడెం రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. అక్రమంగా వేసిన ర్యాంపును జేసీబీ సహాయంతో తొలగించారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు హెచ్చరించారు.

# నెంబర్ ప్లేట్‌లు లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్



**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**



వాహనాల నెంబర్ ప్లేట్‌లు సరిగ్గా లేని వాహనదారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ తోట తిరుపతితో కలిసి బ్రిడ్జి సెంటర్‌లో వాహన తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రతా వారోత్సవాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కొందరు వాహనదారులు వాహనాల నెంబర్లు ట్యాపరింగ్ చేస్తున్నారన్నారు. అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. నెంబర్ ప్లేట్‌లు ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత వాహనదారులపై ఉందన్నారు. నెంబర్ ప్లేట్‌లు లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ధృవీకరణ పత్రాలు లేని వాహనాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లు లేని వారిపై ఇన్సూరెన్స్ లేని వారిపై నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని, వాహనాలపై కేసులు నమోదు చేశారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన ధృవీకరణ పత్రాలు లైసెన్స్‌లు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి లేని వారికి బండి ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం లాంటి వాహనాలపై కేసులు నమోదు చేస్తామన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ తమ వాహనాలను నడపాలని, సిగ్నల్ జంప్, జీబ్రా లైన్ ముందే తమ వాహనాలను ఆపాలని సూచించారు. ప్రతి రోజు ఇలాగే స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని, కావున ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, వాహనదారులు పాల్గొన్నారు.




# కృష్ణకుమారికి కన్నీటి వీడ్కోలు

## -అంతిమయాత్రలో పాల్గొన్న పార్టీ నాయకులు, ప్రజా సంఘాలు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10 :

మణుగూరు మండల సీపీఎం నాయకురాలు, పగిడేరు ఎంపీటీసీ కాంమ్రేడ్ కుంజా కృష్ణకుమారి(51) అంత్యక్రియల్లో వందలాది మంది పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందిన కృష్ణకుమారి అంత్యక్రియలు తన స్వగ్రామమైన పగిడేరులో బంధుమిత్రుల సమక్షంలో నిర్వహించారు. మండలంలోని సీపీఎంతోపాటు పలు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పెద్దఎత్తున తరలివచ్చారు. తొలుత ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, నెల్లూరి నాగేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ వర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య చారి, జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, వైఎస్ ఎంపీపీ కేవీ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటిబోయిన నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు వాసిరెడ్డి చలపతిరావు, పీఏసీఎస్ ఛైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, ఎంపీటీసీ సంఘం జిల్లా కార్యదర్శి గుడిపూడి కోటేశ్వరరావు, కొడిశాల రాములు, సత్రపల్లి సాంబశివరావు, కాంతారావు, తాటి సావిత్రి, పాయం భద్రయ్య, బచ్చల భారతి, తాటి రామకృష్ణ, పిట్టల నాగమణి, నర్సింహారావు, ఉప్పలయ్య, పాపారావు తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా గిరిజన ఉద్యోగుల నూతన సంవత్సరం-2024 క్యాలెండర్‌ను ఏరియా జీఎం దుర్గం రామచందర్ స్థానిక జీఎం కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈసం కృష్ణయ్య, ఇస్లావత్ సతీష్‌కుమార్, మధన్‌నాయక్, నర్సిరెడ్డి, డి.వెంకటేశ్వర్లు, రాందాసు, శంకర్, కృష్ణ, లాల్, నరేష్, హరిలాల్, మహేష్, సురేష్, గోరయ్య, బాలాజీ, శ్రీహరి పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ కరాటె క్లాసులు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10 :



మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు కరాటె ట్రైనింగ్ క్లాసులు ప్రారంభించారు. కరాటె మాస్టర్ ఇర్ప రవి సహకారంతో విద్యార్థులకు కరాటె శిక్షణ ఇవ్వడం జరుగుతుందని లయన్స్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు తెలిపారు. అనంతరం మొక్కలకు ట్రిమ్మింగ్, స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించినట్లు ప్రతి రోజు డయాబెటిక్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీరా హుస్సేన్, అడబాల నాగేశ్వరరావు, గాజుల రమేష్‌కుమార్, డాక్టర్ దుస్సా సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అరీఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమ నిర్వహకులకు ఘన సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10 :

మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం అరీఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమం నిర్వహకులను ఘనంగా సన్మానించారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు మాట్లాడుతూ వృద్ధాశ్రమ నిర్వహకులు ఎంతో వ్యయ ప్రయాసాలకు వెచ్చించి ఆశ్రమం నడుపుతున్నారని సమాజ సేవ చేయడం అభినందనీయమన్నారు. ప్రత్యేకంగా అరీఫా దంపతులను సన్మానించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ మీరా హుస్సేన్, కేశవరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి హెల్త్ క్యాంపు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10 :



మణుగూరు మండలం పగిడేరు పంచాయతీ గొల్లకొత్తూరు గ్రామంలో శనివారం సింగరేణి సేవా సమితి, సింగరేణి వైద్య విభాగం సంయుక్త ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. డాక్టర్ జేపీ రవికుమార్ గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. సౌందర్యవతి, శ్రీకాంత్, వెంకటమారేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ డిపార్టుమెంటు ఉద్యోగుల ఆర్థిక సహాయం

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సివిల్ డిపార్టుమెంటు ఉద్యోగులు శనివారం ప్రమాదంలో గాయపడి కంటి చూపు కోల్పోయిన దానబోయిన సాంబశివరావుకు రూ.15వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఏరియా ఏజీఎం(సివిల్) చేతుల మీదుగా బాధితుడికి నగదు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఈ రాజేంద్రప్రసాద్, ఈఈ డీవీఎస్ఎన్ ప్రవీన్, సూపర్‌వైజర్ బి.దస్రు పాల్గొన్నారు.

## పశువులు తరలిస్తున్న వాహనం పట్టివేత

కరకగూడెం,ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని లక్ష్మీపురం సమీపంలో అక్రమంగా పశువులు తరలిస్తున్న వాహనాన్ని కరకగూడెం స్థానిక పోలీసులు పట్టుకున్నారు.ఎస్ఐ రాజారాం తెలిపిన వివరాల మేరకు టీఎస్ 25 టి 3899 నెంబర్‌గల వాహనంలో 3 ఆవులను వెంకటాపురం గ్రామం నుండి హైదరాబాదుకు తరలిస్తున్న వాహనాన్నినిలిపి సంభదించిన దస్తావేజులను కోరగా సరియైన దస్తావేజులు లేని క్రమంలో వాహనంలోని పశువులను పాల్వంచలోని గోశాలకు తరలించి వాహనాన్ని అదుపులోకి తీసుకొని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు..

## అంగన్‌వాడీ కేంద్రాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించిన ఎంపీపీ తహాశీల్దార్

అశ్వాపురం,ఫిబ్రవరి10,ప్రభాతవార్త.



గతవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్యసమావేశంలో గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం సకాలంలో అందడంలేదని అంగన్‌వాడీ కేంద్రాలపై ఫిర్యాదులు రావడంతో శనివారం ఎంపీపీ ముత్తినేని సుజాత తహాశీల్దార్ బి స్వర్ణ మొండికుంటలోని అంగన్‌వాడీ కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.కేంద్రాలకు హాజరవుతున్న పిల్లలసంఖ్య వారికి అందజేస్తున్న పౌష్టికాహారం మరియు మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు.కేంద్రానికి దగ్గరలోవున్న గర్భిణీలను బాలింతలను పిలిపించి వారికి పాలు గుడ్లు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు.ప్రతి నెల 10వ తారీఖు తర్వాతనే కేంద్రాలకు రేషన్ సరఫరా అవుతున్నట్లు అంగన్‌వాడీ టీచర్లు ఎంపీపీకి తహాశీల్దార్‌కు తెలిపారు.కేంద్రాలకు సరఫరా అయ్యే రేషన్ ఇంటివద్ద కాకుండా అంగన్‌వాడీ కేంద్రాలలోనే భద్రపరచాలని సూచించారు.ఈ సందర్భంగా పిల్లలకు ప్లే కిట్స్ రావడంలేదని చార్ట్‌ల ద్వారానే బోధిస్తున్నట్లు అంగన్‌వాడీ టీచర్లు తెలిపారు.చిన్నారులు గర్భిణీలు బాలింతల పౌష్టికాహారం సకాలంలో అందజేయాలని,వారినుండి ఫిర్యాదులు అందితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సందర్భంగా మండల పరిషత్ పాఠశాలలో మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెడుతున్నారో లేదో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

## నేడు తూర్పు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

ప్రభాతవార్త-కరీమాబాద్:

నేడు తూర్పు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ఆధ్వర్యంలో జరుగుతుందని 34వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి తెలిపారు.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేముల ప్రశాంత్ రెడ్డి హాజరవుతున్నారు.కావున మన 34వ డివిజన్ నుండి మహిళలు, యూత్ సభ్యులు, వివిధ సంఘాలు మరియు కమిటీలు, కార్యకర్తలు, డివిజన్లోని ప్రతి ఒక్కరూ పాల్గొనాల్సిందిగా కోరారు.ఈ సమావేశం స్థలం మహేశ్వర గార్డెన్స్(రాధాకృష్ణ గార్డెన్స్) ఉదయం 11 గంటలకు జరుగుతుందని ఆయన తెలిపారు.

# గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు

-పర్యవేక్షించిన ప్రత్యేకాధికారులు

-సైడ్ డ్రైన్స్ పూడిక తీత, చెత్త తొలగింపు, దోమల నివారణకు ఫాగింగ్



కాటారం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలలో భాగంగా శనివారం గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారులు యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, తాసీల్దార్ ఆర్.నాగరాజు, యంపిఓ ఆర్.ఉపేంద్రయ్యలు మండలంలోని విలాసాగర్, గంగారం, రేగులగూడెం, ధన్వాడ గ్రామ పంచాయతీలలో పారిశుధ్య పనులను గ్రామ పంచాయతీ సిబ్బందిచే చేపించారు. గ్రామ పంచాయతీల పరిధిలోని సైడ్ డ్రైన్స్ పూడిక తీయడం, చెత్తను తొలగించడం, పిచ్చి మొక్కలను తొలగించుట, దోమల నివారణకు ఫాగింగ్‌ను చేయాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ప్రత్యేకాధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులు బీరెల్లి కరుణాకర్, ఈర్నాల ఉమాదేవి, క్రష్ణవేణి, సునీత, అంగన్ వాడీ టీచర్లు శ్రీలత, రజిత, ఆశావర్కర్లు సంధ్యారాణి, విఓఏ శిరీష, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో 50మంది కూలీలు తగ్గకుండా పనికి వచ్చేలా చూడాలి

### -మహాముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు

మహాముత్తారం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త




ప్రతి గ్రామంలో 50మంది కూలీలు తగ్గకుండా పనికి వచ్చేలా చూడాలని మహాముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు అన్నారు. శనివారం ఉదయం పంచాయతీరాజ్ కమీషనర్ జిల్లా కలెక్టర్‌లతో జరిపిన వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రతి గ్రామంలో రోజూ 50మందికి తగ్గకుండా కూలీలు రాకుంటే సంబంధిత యంపిడిఓ, యంపిఓ, ఏపిఓ, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు తెలిపారు. కావున మండల పరిధిలో నేటి నుండి 50మంది కన్న తక్కువ కూలీలు వచ్చిన పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష జరిపి ప్రతి గ్రామంలో ఉదయం కూలీలతో మాట్లాడి రేపటి నుంచి పనికి వచ్చేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో యంపిఓ యం.శ్రీనివాస్ రావు, ఏపిఓ మోరె కుమార స్వామి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మా గ్రామానికి ఎర్రబస్సు సౌకర్యం కల్పించండి

నల్లబెల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



మా కొండాపూర్ గ్రామానికి ఎర్రబస్సు సౌకర్యం కల్పించాలని గ్రామంలో ఉన్న విద్యుత్ వైర్లు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యుత్ సిబ్బంది సహకారంతో ఎత్తుకు వైర్లను గ్రామస్తులు అమర్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా తమ కొండాపూర్ గ్రామానికి ఎర్రబస్సు సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని దీనికి సంబందించి ఆర్టీసి అధికారులకు విన్నవించుకుంటే వారు ఇదే గ్రామంలో విద్యుత్ వైర్లు బస్సులకు తాకే విధంగా ఉండటం చేత ఇబ్బందులను ఎదుర్కొన్నామని విద్యుత్ వైర్లను ఎత్తుగా భిగిస్తేనే ఈ గ్రామానికి బస్సు వస్తుందని పేర్కొనడంతో గ్రామస్తులు రాజకీయాలకు అతీతంగా ఏకమై విద్యుత్ శాఖ సిబ్బంది సహకారంతో గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి గుండా విద్యుత్ వైర్లను శనివారం ఎత్తుగా భిగించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ఇకనైనా మా గ్రామానికి ఆర్టీసి ఎర్ర బస్సు వచ్చేలా చూడాలని ప్రభుత్వంతో పాటు ఆర్టీసి అధికారులు కోరారు. అనంతరం గ్రామస్తులు విద్యుత్ అధికారులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానికులు గువ్వ రాజు, పాల్‌మూర్తి, శివ, రాజేష్, శివకుమార్, కడియాల మనోహర్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తు పత్రాల పరిశీలన వేగవంతం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ మండలంలో వేగవంతంగా సాగుతుంది. మేరకు వరంగల్ డీపీవో కల్పన మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ మండలంలోని ఉప్పరపల్లి, చెన్నారావుపేట, అమీనాబాద్ తదితర గ్రామాలను సందర్శించారు. ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా సబ్సిడీ గ్యాస్ మంజూరి కోసం గ్రామాల వారిగా వచ్చిన దరఖాస్తులను అంగన్‌వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మేరకు జిల్లా స్థాయి అధికారులు శనివారం ఈ ప్రక్రియను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దరఖాస్తు ఫారంలో చూపిన వివరాలన్నింటిని నిశితంగా పరిశీలించాలన్నారు. ఏ ఒక్కటి కూడా తప్పిదాలు లేకుండా చూడాలన్నారు. సాధ్యమైనంత మేరా ఇట్టి ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఎంపివో శ్రీధర్‌రాజు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు రాజేందర్, రాజు, షకీల్, సురేష్ తదితరులు ఉన్నారు.

## జయముఖిలో ఇంజనీరింగ్‌లో ముగిసిన స్టూడెంట్ ఎనేబుల్మెంట్

చెన్నారావుపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

స్థానిక ముగ్దుంపురం జయముఖి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఐసీటీ అకాడమీ, పేపాల్ ఆధ్వర్యంలో మూడు వారాలుగా నిర్వహించిన హ్యాండ్స్ హాన్‌ప్రోగ్రాం శనివారం ఘనంగా ముగిసింది. ఈ హ్యాండ్ హాన్‌ప్రోగ్రాం విద్యలో ఐసీటీ యొక్క ఏకీకరణలోని వివిధ సమస్యల గురించి విద్యార్థులకు క్లుప్తంగా పవర్ బీఐ, స్టాఫ్ స్కిల్స్‌ని పవన్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరిస్తూ, విద్యార్థులకు వచ్చిన సందేహాలకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వీ.జానకి, కళాశాల ప్రెసిడెంట్ సీహెచ్ నర్సింహారెడ్డి, కళాశాల డైరెక్టర్ సీహెచ్ వాహినిదేవి, కళాశాల యాజమాన్యం జీ.శంకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్, డా.పి.శ్రీనివాసరావు, కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా.ఈ. శ్రీరాం, పవర్ బి. ట్రైనర్ మల్లికార్జున, మాధవేంద్రసింగ్, ఫ్రీలన్ అండ్ స్టాఫ్ స్కిల్ ట్రైనర్ బి.సురేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.






## నేడు పట్టణంలో పలు అభివృద్ది పనులు ప్రారంభం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు పురపాలకం ఆధ్వర్యంలో నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతులమీదుగా శంకుస్థాపన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు ఒ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని గోవింద్ సెంటర్ నుంచి చెరువుకట్ట వరకు డివైడర్, సెంట్రల్ లైటింగ్‌తో పాటు పట్టణ ప్రధాన రహదారికి అనుబంధంగా ఉన్న పుర వీధుల్లో సైతం డివైడర్ల ఏర్పాటుకు శంకుస్థాపనలు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్లు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మహాలక్ష్మి ఆన్లైన్ విధానాన్ని పరిశీలించిన ఆర్డీవో

గుండాల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో భాగంగా గత రెండు రోజులుగా మహాలక్ష్మి గ్యాస్ ఆన్లైన్ విధానాన్ని శనివారం మండల కేంద్రంలో ఆర్డీవో శిరీష పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం వర్తించే విధంగా చూడాలని సంబంధిత అధికార్లకు సలహాలు, సూచనలు చేసారు. స్వయంగా కొత్తగూడెం రెవెన్యూ డివిజన్ అధికారి దరఖాస్తు చేసుకున్న ఆన్లైన్ చేస్తున్న ఇళ్లకు వెళ్ళి పరిశీలించి సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో తసీల్దార్ రంగ, మండల పంచాయితీ అధికారి హాజరత్‌వలి, ఆర్ఐ నాగేశ్వరావు, కార్యదర్శి ఠాకూర్ మనోహర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రన్న ఆశయాలను కొనసాగిస్తాం



గుండాల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :

ఇటీవల అనారోగ్యంలో అమరుడైన కుంజ ఎర్రన్న ఆశయాలను కొనసాగిస్తామని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నేతలు చంద్ర అరుణ, నాయిని రాజులు అన్నారు. అమరుడు స్వగ్రామం మరన్‌లంక గ్రామంలో శనివారం పార్టీ మండల కార్యదర్శి కొమరం శాంతయ్య అధ్యక్షతన సంతాప సభను ఏర్పాటు చేసారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కుంజ ఎర్రన్న చిన్నతనం నుండే పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసాడని తన తుదిశ్వాస విడిచేవరకు పార్టీ అభ్యున్నతి పనిచేసాడని కొనియాడారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని , సానుభూతి తెలియ జేసారు. భారత విప్లవోద్యమ బలోపేతానికి మూడు కమ్యూనిస్టు పార్టీలు ఐక్యమౌతున్న సందర్భంగా ఖమ్మం నగరంలో జరిగే భారీ బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సభలో మాచర్ల సత్యం, ఈసం శంకర్, బిచ్చా, వాంకుడోత్ అజయ్, వెంకటేశ్వర్లు, ఈసం చంద్రయ్య, ఆజాద్, లక్ష్మయ్య, మంగయ్య, రాజు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

దుగ్గొండి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

మండ లంలోని బల్వంత పురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో సకినాల జైపాల్ మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని శనివారం నర్సంపేట డివిజన్ మున్నూరుకాపు సంఘం ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కూస సుదర్శన్‌పటేల్ పరామర్శించి ఓదార్చారు. ఈ పరామర్శలో నల్లబెల్లి మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షుడు కస్తూరి రవీందర్, కొలగాని రామారావు, మధుకర్, కూస రాజయ్య, నాగరాజు, పాణి, సకినాల వేణు, నరేష్, మహేష్ పాల్గొన్నారు.

## అయోధ్యకు బయలుదేరిన రామ భక్తులు



*దమ్మపేట, ప్రభాతవార్త:*
అయోధ్య శ్రీరాముని దర్శనం కోసం దమ్మపేట మండలం నుండిరామ భక్తులు బయలుదేరి వెళ్లడం జరిగింది. అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ఠ ఇటీవల జరిగిన నేపధ్యంలో అందరి చూపు అయోధ్య బాలరాముడి దర్శనం కోసం ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో శనివారం దమ్మపేట నుండి రామదండు బృందం, విశ్వ హిందు పరిషత్, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, బిజెపి కార్యకర్తలు, హిందు బంధువులు రామ నామ స్మరణతో అయోధ్యకు బయలుదేరారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ సంతాన వేణుగోపాల స్వామి నుండి ఆంజనేయ స్వామి గుడి వరకూ శోభాయాత్ర జరిపి వెళ్లడం జరిగింది.

## వికెడివిలో ఇంటర్ విద్యార్థుల వీడ్కోలు వేడుక

*అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*



స్థానిక వికెడివిఎస్ రాజు జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేసి అలరించారు. ఈ క్రమంలో ఈ సమావేశంలో అధ్యాపకులు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఎంచుకున్న లక్ష్యాలను చేరుకునేందుకు క్రమశిక్షణతో ముందుకు సాగాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని అన్నారు. పోటీ పరీక్షల్లో ఏ విధంగా ఎదుర్కోవాలి, పరీక్షకు ఏ విధంగా సన్నద్ధం కావాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి శేషుబాబు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దయాకర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మల్లిబాబు యాదవ్

*కామేపల్లి,ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :*
పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇన్‌చార్జ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మేనల్లుడు తుంబూరు దయాకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమక్షంలో డీసీసీబీ డైరెక్టర్, పొంగులేటి అనుచరుడు మేకల మల్లిబాబు యాదవ్, మేకపోతుల మహేష్‌లు భారీ కేక్ కట్ చేసి దయాకర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ.... జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండి మంత్రి తరుపున ఆందోళన పడవద్దని మనోధైర్యం, ఉత్సాహం కల్పిస్తూ, క్యాంప్ ఆఫీస్‌కే పరిమితం కాకుండా, శ్రీనన్న సమయానుకూలంగా లేనప్పుడు గ్రామాలకు సైతం వెళ్ళి కార్యకర్తల సమస్యను పరిష్కరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న దయాకర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. క్యాంప్ ఆఫీస్‌కి వచ్చి ప్రజలు చెప్పుకుంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు మంత్రికి తెలియజేస్తూ, మా అందరి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న దయాకర్‌రెడ్డి నిండు నూరేళ్ళు చల్లగా జీవించాలని కార్యకర్తలు, నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బానోతు నర్సింహానాయక్, మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షుడు మేకల మల్లికార్జునరావు, ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, మేకల మహేష్‌బాబు, బండి ఉపేందర్, ధరావత్ హరిచంద్ర, జక్కంపూడి వెంకటేశ్వర్లు, బండి లక్ష్మీ, నర్సు, మొగిలి శ్రీను, బండి వీరన్న, జలగం శ్రీను, పిచ్చయ్య, చల్ల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి



*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*
మార్చి 3, 4, 5 తేదీల్లో ఖమ్మంలో జరిగే సిపిఐఎంఎల్ మాస్‌లైన్(ప్రజాపంథా) జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ప్రజాపంథా పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రం అశ్వారావుపేటలోని పార్టీ కార్యాలయంలో మహాసభలకు సంబంధించిన పోస్టర్‌నుఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని దోపిడి చేస్తున్న శక్తుల అణచివేతే లక్ష్యంగా సిపిఐఎంఎల్ ప్రజాపంథా, సిపిఐ ఎంఎల్ఆర్ఐ, పిసిసి సిపిఐ ఎంఎల్ కలిసి ఐక్యతా జాతీయ మహాసభలు ఖమ్మంలో జరుగుతున్నాయని అన్నారు. దేశంలో పాసిస్టు ప్రమాదం పెరుగుతుందని ఈ తరుణంలో విప్లవ కారులంతా ఐక్యంగా పోరాడాలని కోరారు. మహాసభలకు ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంగాల కల్లన్న, వాసం బుచ్చిరాజు, గొంది లక్ష్మణరావు, కన్నయ్య, వంగారావు తదితరులు పాల్గొన్నారు.

## తునికాకు ప్రూనింగ్ పనులు మొదలు పెట్టాలి



*దమ్మపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*
తునికాకు యూనిట్‌ల వేలంపాటలు నిర్వహించిన వెంటనే ప్రూనింగ్ పనులు మొదలు పెట్టాలని జిల్లా నాయకులు అమర్లపూడి రాము డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం దమ్మపేటలో ప్రదర్శన నిర్వహించి తహశీల్దార్ కార్యాలయంలో, మండల పరిషత్ కార్యాలయంలో వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో పేదలకు ఎండాకాలంలో తునికాకు సేకరణ ఉపాధిగా ఉంటుందని అన్నారు. పేదలకు జీవనాధారమైన తునికాకు యూనిట్‌లకు ప్రభుత్వం రేటు నిర్ణయించాల్సి ఉన్నా కాని ఇప్పటి వరకూ వేలంపాటలు నిర్వహించకుండా రేటు నిర్ణయించకుండా తునికాకు కార్మికులకు అన్యాయం చేస్తుందని అన్నారు. వెంటనే వేలం పాట నిర్వహించాలని, 50 ఆకుల కట్టకు రూ.5 చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తోడెం దుర్గమ్మ, కురసం ముత్యాలరావు, బండి ఆదినారాయణ, పద్దు, ఎర్రయ్య, కొండ్రు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



*దమ్మపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*
స్థానిక సుందరయ్యభవన్‌లో శనివారం మండలంలోని అఖిలపక్ష పార్టీల నాయకులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఈనెల 16న నిర్వహించతలపెట్టిన దేశవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి అధికారంలోకి వచ్చిన ఈ 10 సంవత్సరాల కాలంలో కార్మిక, కర్షక ప్రజానీకానికి ఉపయోగపడింది ఏమీ లేదని ప్రజలపై భారాలు మోపుతూ తెగ బలిసిన వర్గాలకు దేశసంపదను అప్పనంగా అప్పజెబుతుందని అన్నారు. బిజెపి ప్రభుత్వ కార్పొరేట్, మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ జరిపే ఈ బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా నాయకులు అమర్లపూడి రాము, తోడెం దుర్గమ్మ, సిపిఐ నాయకులు యార్లగడ్డ భాస్కరరావు, సిపిఎం నాయకులు మోరంపూడి శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు మద్దిశెట్టి సత్యప్రసాద్, టిడిపి నాయకులు వలీపాషా, బిఆర్ఎస్ నాయకులు యార్లగడ్డ బాబు, రైతు సంఘ నాయకులు దొడ్డ లక్ష్మినారాయణ, శివకృష్ణ, పిట్టల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.




## గురుకులాల్లో ప్రమోషన్లు, బదిలీలు చేపట్టండి

*దమ్మపేట ఏజెన్సీ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:*



గిరిజన గురుకులాల్లోని ఏజెన్సీలోని సుదూర ప్రాంతాల్లో ఏళ్ల తరబడి పని చేస్తున్న ఉద్యోగులకు ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని టీఈఈపీ రాష్ట్ర అధ్యక్షులు సూతకాని శ్యామ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరేళ్ల క్రితం గురుకులాల్లో పాక్షికంగా ప్రమోషన్లు, బదిలీలు జరిగాయి కానీ పూర్తి స్థాయి జరగలేదన్నారు. ఇప్పుడు ట్రిబ్ ద్వారా గురుకుల పాఠశాల, కళాశాలల్లో ఉపాధ్యాయ, అధ్యాపకుల పోస్టులకు నియామకాలు చేపడుతున్నారని, దీని ద్వారా పని చేస్తున్న వారు సర్వీసుల్లో జూనియర్‌లని, దూర ప్రాంతాల్లో పనిచేస్తున్న వారికి వారి ప్రాంతానికి వచ్చే అవకాశం పోతుందని, కాబట్టి ప్రమోషన్లు, బదిలీల తరువాతే పోస్టింగ్‌లు ఇవ్వాలన్నారు. అవరోధాలు ఏమైనా ఉంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చొరవ చూపి తమకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు పెద్ద పీఠ

*దమ్మపేట ఏజెన్సీ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్థిక శాఖ మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క బడ్జెట్‌లో బీసీ సంక్షేమానికి రూ. 8000 కోట్లు కేటాయించడం అభినందనీయమని కాంగ్రెస్ నాయకులు ముళ్లపూడి వెంకటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఉన్నత స్థానాలు కల్పిస్తుందని ఆశా భావం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి, బీసీల సంక్షేమానికి కృషి చేసిన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు, కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాపంథా నాయకురాలు గంగక్క మృతి



*దమ్మపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*
మండలంలోని జమేదారు బంజర పంచాయతీకి చెందిన సిపిఐఎంఎల్ ప్రజాపంథా నాయకురాలు ఊకే గంగక్క అనారోగ్యంతో మరణించారు. ఈ నేపధ్యంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి రాము గంగక్క భౌతికకాయాన్ని సందర్శించి పార్టీ కండువా కప్పి నివాళులు అర్పించారు. గంగక్క మండలంలో జరిగిన పోడుభూముల పోరాటంలో కీలకపాత్ర పోషించిందని, అక్రమ కేసులు, నిర్బంధాలు విధించినా భయపడకుండా ప్రజలను పోరాటం వైపు నడిపిందని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబానికి సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి ఆదినారాయణ, చాపా ముత్యాలరావు, తాటి నారాయణ, వాడె గిరి తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత మహాసభల ప్రచార గోడ పత్రికల ఆవిష్కరణ

*కామేపల్లి,ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :*
పీసీసీ (సీపీఐ ఎంఎల్) (సీపీఐ ఎంఎల్) ఆర్ఐ (సీపీఐ ఎంఎల్) ప్రజాపంథా మార్చి 3,4,5వ తేదీలలో ఖమ్మంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ మహాసభను జయప్రదం చేయాలని కొత్త లింగాల గ్రామంలో వాల్ పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. సీపీఐ ఎంఎల్ మాస్‌లైనన పార్టీ డివిజన్ కార్యదర్శి యూసీస్ మాట్లాడుతూ.... జిల్లాలోని విప్లవ అభిమా నులు, ప్రజలు, సానుభూతిపరులు మహాసభలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈఆవిష్కరణకు మాస్‌లైన్ మండలం సహాయ కార్యదర్శి తేలు రాకేష్, మండల నాయకులు గుగులోతు తేజ, చల్లా రాజు, నాయకులు పగిడిపల్లి సరవయ్య, వీరయ్య, నాగేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# సిపిఎం నాయకులు పైన అక్రమ కేసులు ఎత్తివేయాలి:భూక్యా వీరభద్రం

వైరా, ఫిబ్రవరి10,ప్రభాతవార్త: వైరా నియోజకవర్గ పరిధిలోని కారేపల్లి మండల కేంద్రంలో వందలాది మంది వికలాంగులు, దివ్యాంగులు సదరం క్యాంపులో సర్టిఫికెట్లు తీసుకోవడం కోసం స్లాట్ బుకింగ్ కోసం వచ్చిన వారికి స్లాట్ బుకింగ్ చేయకపోవడంతో మండల కేంద్రంలో ఆందోళనకు దిగిన వికలాంగులకు అండగా నిలబడ్డ సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, కారేపల్లి మండల కార్యదర్శి కె.నరేంద్ర, సిపిఐఎంఎల్(న్యూడెమోక్రసీ) మండల కారనయదర్శి వై.ప్రకాష్ తదిరులు పైన పోలీసులు అక్రమంగా కేసులు బనాయించడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం తెలిపారు. ప్రజా సమస్యలపైన నిరంతరం పోరాడుతున్న నాయకుల పైన క్రిమినల్ కేసులు పెట్టడం సబబు కాదని, పోలీసు యంత్రాంగం పెట్టిన కేసులను వెంటనే బేషరతుగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలనలో ప్రజల పక్షాన పోరాడే వారిపైన కేసులు పెట్టడం రాష్ట్ర ప్రభుత్వానికి మంచిది కాదని గుర్తు చేశారు. ప్రజలు తమ హక్కుల కోసం రోడ్లపైకి వచ్చి నిరసన తెలియజేయడమే నేరంగా పరిగమణించడం సరైంది కాదని, నిరసన తెలపడం భారత రాజ్యాంగం ప్రజలకు వచ్చిన హక్కు అని గుర్తు చేశారు. వికలాంగులకు సదరం క్యాంపులు మండల కేంద్రాల్లో నిర్వహించాలని ఆయన ఓ ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మాజీ సర్పంచ్ పాలకవర్గాన్ని సన్మానించిన గ్రామస్తులు

కారేపలి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : పంచాయితీ అభివృద్ధికి తన వంతు కృషి చేశానని తొడిదలగూడెం గ్రామ మాజీ సర్పంచ్ భూక్యా కుమార్ శనివారం పేర్కొన్నారు. సింగరేణి మండలం తొడిదలగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ కుమార్, ఉప సర్పంచ్ ఢిల్లీ లక్ష్మీ, పాలకవర్గ సభ్యులకు గ్రామస్తులు, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... పంచాయితీ అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్ల నిర్మాణం గ్రామ అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. అనంతరం





గ్రామస్తులు అధికారుల సహకారంతో పలు రకాల నిధులు పంచాయితీకి మంజూరు చేయించి పనులు పూర్తి చేశామన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా తమ బాధ్యతలు నిర్వర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్,ప్రధానోపాధ్యాయులు అనసూయ, విజయ, ఏఎన్ఎం ధనలక్ష్మీ, కోటమ్మ, అంగన్వాడీ టీచర్లు అరుణ, విజయకుమారి, ఆశా కార్యకర్తలు కరుణ, పద్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జన్మదినం రోజు సెలవు ప్రకటించిన సీఎం, మంత్రులకు పాలాభిషేకం

కారేపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : బంజారాల ఆరాధ్యధైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం సెలవు ధినంగా ప్రకటించినందున శనివారం సింగరేణి మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్‌నాయక్‌లు చిత్రపటానికి మండల కాంగ్రెస్ పాలాభిషేకం నిర్వహించింది. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రప్రకాష్ మాట్లాడుతూ.... ఎన్నో సంవత్సరాలుగా బంజారా సోదరులు సేవాలాల్ మహారాజ్ జన్మదినాన్ని సెలవు ధినంగా ప్రకటించాలని కోరుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించడంతో బంజారాల చిరకాల వాంచ నెరవేరిందన్నారు. ఈ



కార్యక్రమంలో మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాస్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్‌నాయక్, ఎస్సీ సెల్ నాయకుడు మేదరి టోనీ, సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, జిల్లా ఎస్టీ సెల్ నాయకుడు భీముడు నాయక్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ధరావత్ వినోద్‌నాయక్, సీనియర్ నాయకులు సురేందర్, మనియార్, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ రామచందర్,కడియాల సుధాకర్, గుగులోతు బాబు, కమలాపురం సర్పంచ్ గుగులోత్ మంగయ్య, పద్మ, బోడ సెట్రామ్, వినోద్, తేజావత్ రఘు, రాంబాబు, భావ్‌సింగ్, రవీందర్, చంద్రునాయక్, గణేష్, బాబుసింగ్, మేదరి రాజా, నంద రాజ్, ఈరు, రవినాయక్, రమేష్ నాయక్, లక్ష్మణ్ నాయక్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ల వినియోగంపై వాహనదారులకు సీఐ సూచనలు

కారేపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో ఇటీవల కాలంలో తలకి గాయం అయిన కారణంగా ప్రాణాపాయం జరుగుతుందని వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరిస్తే రక్షణ కవచంగా ఉపయోగపడుతుందని కారేపల్లి రూరల్ సీఐ బి తిరుపతిరెడ్డి శనివారం పేర్కొన్నారు. కారేపల్లి క్రాస్ రోడ్డు రహదారి మార్గంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు పలు సూచనలు ఇస్తూ రహదారిలో జాగ్రత్తలు సరిగా పాటించపోవడంతో భారీ మూల్యం చెల్లించక తప్పడం లేదన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని తెలుపుతూ... రోడ్డు ప్రమాదంలో హెల్మెట్ లేకపోవడంతో చాలా మంది అక్కడికక్కడే మృతి చెంది, గాయాలైన సందర్భాలు నిత్యం చూస్తూనే ఉన్నామన్నారు. హెల్మెట్ ఉంటే ఏమి జరగకుండా ఉండేదనుకుంటామే తప్ప హెల్మెట్‌ను మాత్రం పెట్టుకోవడం లేదన్నారు. అవగాహన లేని వాహనదారుల నిర్లక్ష్యధోరణి కారణంగా ప్రమాదలు జరుగుతున్నాయి. ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే రోడ్డు ప్రమాదాల విషయంలో ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉండదని తెలిపారు. వాహనాల తయారీదారులు రవాణా శాఖాధికారులు, ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నప్పటికీ గమ్యానికి త్వరగా చేరుకోవాలనే ఆతృతతో హెల్మెట్ వాడకాన్ని విస్మరిస్తున్నట్లు తెలిపారు. శరీరంలో అన్ని అవయవాల కంటే తలకు విశిష్టమైన స్దానం ఉన్న



సంగతి తెలిసిందే. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు మెదడుకు దెబ్బతగిలిన చోట ఉన్న మెదడు కణాలుగా పిలిచే న్యూరాన్లు నశిస్తాయి. దీనివల్ల అవయవాలు శాశ్వతంగా చచ్చుబడిపోతాయి. కాబట్టి తలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.

## భట్టీ ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్ల హర్షం

వైరా, ఫిబ్రవరి10,ప్రభాతవార్త:



శాసనసభలో తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధి ఆశీస్సులతో ఇందిరమనమ రాజ్యం ప్రవేశెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలను ఆకట్టుకుందని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శీలం వెంకటనర్సిరెడ్డి అన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టీవిక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అన్ని వర్గాలకు సముచిత స్ధానం లభించిందని తెలిపారు. వ్యవసాయం, పంచాయతీరాజ్ ఎస్సీ సంక్షేమం, బిసి సంక్షేమం, విద్యారంగానికి, విద్యా గృహజ్యోతికి కేటాయించిన నిధులు బాగున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల వర్గాలకు నిరుపేదలకు సముచిత స్ధానం దక్కిందని నర్సిరెడ్డి తెలిపారు. భట్టీవిక్రమార్క ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ హర్షం ప్రకటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధనయంలో తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాల అభివృద్ధికి బాటలు వేస్తుందని, మహాలక్ష్మి పధకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. విదన, వైద్యం రంగం నీటిపారుదలశాఖలకు నిధులు కేటాయించి ఆ శాఖలకు సముచిత స్ధానం కల్పించిందని అన్నారు.

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో లాప్టాప్ వితరణ




వైరా, ఫిబ్రవరి10,ప్రభాతవార్త: వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు వుంద్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం పెళ్లిరోజు జరుపుకుంటున్న లయన్ డాక్టర్ లగడపాటి శ్రీచరిత, డాక్టర్ అవినాష్‌ల మొదటి పెళ్లిరోజు సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో డిగ్రీ చదువుతున్న విద్యార్ధిని వైరాకు చెందిన గుత్తా శ్రీనిజకు లాప్టాప్ అందించారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంతోమంది పేద విద్యార్థులకు లాప్టాప్‌లు అందజేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, ఆర్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, పోతినేని భూమేష్, లగడపాటి లక్ష్మీరాజ్యాం, తోటకూర శ్రీకాంత్, వుయ్యూరు రామకృష్ణ, జాలా మహాలక్ష్మి పాల్గొన్నారు.

## సాహితివేదిక జిల్లా అధ్యక్షునిగా రామన అచ్యుతరావు

వైరా,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:



పుడమి సాహితివేదిక సామాజిక సేవా విభాగం జిల్లా అధ్యక్షునిగా రామన అచ్యుతరావు, ప్రధాన కార్యదర్శిగా తాటిపల్లి సుధీర్‌ని నియమించి నియామక పత్రాలను పుడమి సాహితివేదిక జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చిలుముల బాలరెడ్డి అందజేశారు. క్రమశిక్షణ గల వ్యక్తులుగా ఈ పదవులకు ఇరువురు మరింత వన్నె తెస్తారని పుడమి సాహితి వేదిక సంస్థ బలోపేతానికి కృషి చేస్తారని మరింత బాధ్యతగా వ్యవహరిస్తారని కోరుకుంటూ వీరిని నియమించడం జరిగిందని చిలుముల బాలరెడ్డి తెలియజేశారు. అచ్యుతకు జిల్లా పదవి రావడం పట్ల పెనుగొండ ఉపేందర్‌రావు, దొడ్డా వరప్రసాదరావు, మాదినేని లక్ష్మణరావు, కట్ల రంగారావు, మాదినేని నాగరాణి, రంగా సత్యనారాయణ, పుప్పాల అనంతరామయ్య, మాదినేని దుర్గాప్రసాద్ తదితరులు హర్షం

# కల్లూరు మండలంలో బియ్యం "బకాసురులు"

- "తంబ్‌కు తంబ్ పెట్టు.. కేజీ పది రూపాయలు పట్టు" - ఇతర జిల్లాలకు, పక్క రాష్ట్రాలకు తరలుతున్న పేదల బియ్యం

- అక్రమ వ్యాపారులతో రేషన్ డీలర్ల సంబంధాలు..? - అక్రమ రేషన్ వ్యాపారంలో జిల్లాలో ప్రథమ స్థానంలో కల్లూరు మండలం





కల్లూరు, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త)

కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉన్న రేషన్ డీలర్లు కొందరు బియ్యం వ్యాపారులతో కుమ్మక్కై అక్రమ వ్యాపారం చేస్తూ అక్రమార్జన చేస్తున్నారు. మరి కొందరు సొంత వాహనాల్లో బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు విమర్శలు వస్తున్నవి. కొందరు డీలర్లు అక్రమ వ్యాపారులతో సంబంధాలు పెట్టుకుని ఇతర జిల్లాలకు పేదల బియ్యం పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నట్లు గ్రామాల్లో అనుకుంటున్నారు. కొందరు డీలర్లు లెక్కకు మించి వ్యాపారం చేసి లక్షలాది రూపాయలు కూడబెట్టి అక్రమార్జన చేస్తూ ఇండ్లు, ఇళ్ళ స్థలాలు, వ్యవసాయ భూములు, ఇతర ప్రాంతాలలో కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారు. పేదల బియ్యంతో అధిక సంపాదన చేస్తున్నారు. కల్లూరు మండల పరిధిలోని 33 మంది రేషన్ డీలర్లు ఉండగా రేషన్ కార్డులు 20,639 మంది కార్డులు కలిగి ఉన్నారు. 51,579 ప్రజలు ప్రతి నెలా రేషన్ షాపుల నుంచి బియ్యంను తీసుకుంటున్నారు. కల్లూరు మండలం ఆంధ్రా రాష్ట్రానికి ఆనుకుని ఉండటం వలన అక్రమ వ్యాపారానికి అనుకూలంగా ఉంది. కల్లూరు మండలం అక్రమ రేషన్ వ్యాపారంలో జిల్లాలో ప్రథమ స్థానంలో ఉందని మండలంలో చర్చలు సాగుతున్నవి. ఒక్కో వ్యక్తి వేలిముద్ర పెట్టగానే కొందరు డీలర్లు వారి వద్ద నుంచి పది రూపాయలకు కొనుగోలు చేసి బయట రూ. 12 లకు అమ్మేస్తున్నారు.మరి కొందరు డీలర్లు ఉప్పు, కంది పప్పు, నూనె, పంచదార, సరుకు, సబ్బులు ఇస్తున్నారు. మరి కొందరు తంబుకు తంబు పెట్టు, కేజీ పది రూపాయలు పట్టు ఐదు తారీకు నుంచి 15వ తేదీ వరకు రేషన్ షాపుల వద్ద ప్రచారం చేస్తున్నారు. మరి కొన్ని గ్రామాలలో రేషన్ షాపుల వద్ద రేషన్ రాబందులు బయట కూర్చొని కేజీ రూ. 10 నుంచి రూ. 12 అంటూ పోటా పోటీ ప్రచారంతో కొనుగోలు వారు మధ్య వివాదాలు కొనసాగుతూ పెద్ద మనుషుల్లో పంచాయితీలు నడిచాయి. ప్రతి నెలా రెండవ శనివారం, ఆదివారం, పబ్లిక్ సెలవుల్లో రాత్రి గం. 10 గంటల నుంచి తెల్లవారుజాము వరకు ప్రత్యేక వాహనాల్లో ఇతర రాష్ట్రాలకు అంతర్ రాష్ట్రాలకు రేషన్ రాబందులు రేషన్ డీలర్లకు అనుసంధానంగా ఉంటూ బయటకు పంపిస్తున్నట్లు మండలంలో ప్రచారం జరుగుతుంది. ఇంత ప్రచారం జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేస్తూ మామూళ్ళ మత్తులో ఉన్నట్లు ఎవరికీ ఇచ్చేది వారికి ఇస్తున్నామంటూ డీలర్ల మధ్య సంభాషణ జరుగుతుంది. ప్రతి గ్రామంలో రేషన్ బియ్యం దందా వీరులు కనీసం ముగ్గురు నలుగురు కలిసి రేషన్ కార్డుల వారి వద్ద కొనుగోలు చేసి సెలవు రోజుల్లో అంతర్ రాష్ట్రానికి పంపిస్తున్నట్లు రేషన్ దందా వీరులు అనుకుంటున్నారు. అధికారుల అండదండలతోనే రేషన్ డీలర్లు, గ్రామీణ ప్రాంతాల్లో రేషన్ రాబందులు అక్రమ వ్యాపారం చేస్తున్నట్లు మండలంలో చర్చలు కొనసాగుతున్నవి. వ్యాపారం చిన్నదైనా లాభం అధికంగా ఉంటుందని వారు అనుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి రేషన్ షాపుల్లో నగదు బదిలీ, ఉప్పు, పప్పు, మంచి నూనె, కందిపప్పు, పంచదార అక్రమ వ్యాపారంకు తంబు పెట్టి కేజీకి పది పట్టు అక్రమ వ్యాపారాన్ని అరికట్టాలని అక్రమ రేషన్ డీలర్లు, రేషన్ రాబందులపై నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని కల్లూరు మండల ప్రజలు సంబంధిత శాఖ అధికారులను కోరుతున్నారు.

# హనుమాన్‌నగర్‌లో డ్రైనేజీ అస్తవ్యస్తం

## డ్రైనేజీని పరిశీలించిన కాంగ్రెస్ నేత డా. మట్టా దయానంద్





సత్తుపల్లి, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త):

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్‌నగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద పూర్తి స్థాయిలో శిథిలావస్థలో ఉండటంతో మురుగునీరు చెత్తతో ఆగిపోయి నీరు బయటకు వెళ్లడానికి వీలు లేక ఆ నీటి వల్ల హనుమాన్‌నగర్ కాలనీ వాసులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. బ్రిడ్జి కింద ఉన్నటువంటి డ్రైనేజీ శిథిలావస్థలో ఉండి కుళ్లి పోవడంతో కాలనీ వాసులు గత కొంత కాలం నుండి అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా పట్టించుకోవడం లేదని, వర్షాల సమయంలో నిరంతరం డ్రైనేజీ మీదకు వచ్చి బయటకు వెళ్లడానికి వీలు లేక ఇళ్లల్లోకే రావడంతో ప్రజలు నానా అనవస్థలకు గురవుతున్నారని, ఈ మురుగునీరు ప్రభావం మూలంగా పిల్లలకు, పెద్దలు సైతం దోమల భారిన పడి వివిధ రకాల వ్యాధులకు వస్తున్నాయని, ఈ డ్రైనేజీలో ఉన్న నీటిని బయటకు వెళ్లే విధంగా శాశ్వతమైన పరిష్కార మార్గాన్ని చేపట్టాలని కాంగ్రెస్ ప్రముఖులు ఎమ్మెల్యే డా. రాఘమయి దృష్టికి తీసుకెళ్లగా, శనివారం డా. మట్టా దయానంద్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కొత్తగూడెం సింగరేణి ఏరియా ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, సత్తుపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు శనివారం సందర్శించారు. హనుమాన్ నగర్ కాలనీ వాసులు డ్రైనేజీ వల్ల ఎదుర్కొంటున్న సమస్యలను డా. దయానంద్ అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులు పడే ఇబ్బందులను గుర్తించి మున్సిపల్ కమిషనర్ కోడూరి సుజాతకు సమాచారం అందించడంతో వెంటనే ఆమె ప్రదేశం వద్దకు రావడం జరిగింది. కాలనీ వాసులు డ్రైనేజీ గురించి పడుతున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని కమిషనర్ సుజాత దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఆమె స్పందిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను త్వరలో పరిష్కరిస్తానని, నీరు బయటకు వెళ్లే విధంగా కృషి చేస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. అలాగే జేవీఆర్ పార్కు ఎదురుగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించగా, అట్టి గృహాల్లో దాదాపు 100 కుటుంబాల మేర నివసిస్తున్నాయి. ఈ డబుల్ బెడ్ రూమ్ ప్రాంతంలో కూడా డ్రైనేజీ వ్యవస్థ హస్తవ్యస్తంగా ఉందని, వర్షాలసమయంలో నానా అవస్థలు పడుతున్నామని, అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని, డబుల్ బెడ్ ఇండ్ల బాధితులు అక్కడకు వచ్చిన కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కొత్తగూడెం సింగరేణి ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఆ ప్రాంతంలోని డ్రైనేజీ వ్యవస్థ పరిసరాలు హస్త వ్యస్తంగా ఉండటాన్ని చూసి హవాక్కయ్యారు. ప్రజలు జీవించే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, ప్రజల సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ కె,. సుజాతకు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్‌లు ఆమెకు వివరించారు. ఆయన వెంట కిష్టారం ఉప సర్పంచ్ కొలవసేని ధనుంజయ్, కాంగ్రెస్ నాయకులు బత్తుల భరత్, కమల్ పాషా, గోలి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## మొక్కులు చెల్లించుకున్న తల్లాడ మండల కాంగ్రెస్ నేతలు



తల్లాడ, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త)

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌కు టికెట్ రావాలని మొక్కుకున్న ఎమ్మెల్యే ప్రధాన అనుచరులు టిక్కెట్ రావడంతో పాటు, ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో విజయం సాధించడం పట్ల ఉమ్మడి నల్గొండ జిల్లా యడ్రవరం గ్రామంలో కొలువుదీరిన బాల ఉగ్ర నరసింహస్వామికి శనివారం మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు వద్దే రామారావు, తల్లాడ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, అన్నారుగూడెం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ళ మల్లిఖార్జునరావు, మాజీ ఎంపిటిసి తాళ్ళ జోసెఫ్, పొన్నం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులు సహకరించండి

తల్లాడ, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకం క్రింద దరఖాస్తు చేసుకున్న ప్రతి గ్రామంలోని లబ్ధిదారుల ఇళ్ళ వద్దకు ఈ నెల 15వ తేదీ వరకు విద్యుత్ అధికారులు సమాచారం కోసం వస్తారని కావున వినియోగదారులు సహకరించాలని తల్లాడ విద్యుత్ శాఖ ఏఈఈ రాజేష్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. వినియోగదారులు రేషన్ కార్డు నెంబర్, ఆధార్ కార్డు నెంబర్, ప్రజాపాలన దరఖాస్తు రశీదు నెంబర్, ఫోన్ నెంబర్, విద్యుత్ సర్వీస్ నెంబర్ తదితర వివరాలను విద్యుత్ సిబ్బందికి తెలియజేసినట్లైతే మీ సర్వీస్ ధృవీకరించబడుతుందని తెలిపారు. ఒక వేళ సిబ్బంది గృహాలకు వచ్చినప్పుడు మీరు ఇంటి వద్ద లేనట్లయితే సంబంధిత పత్రాలు, జిరాక్స్ కాపీలను మండల కేంద్రంలోని విద్యుత్ రెవిన్యూ కార్యాలయం (బిల్లు వసూలు కేంద్రం)లో సమర్పించాలని లేదా మల్లారం సబ్ స్టేషన్ వద్ద గల ఏఈ కార్యాలయంలోనైనా ఈ నెల 15వ తేదీ లోగా అందజేయాలని ఏఈఈ రాజేష్ తెలిపారు.

## 16న భారత్ బంధ్‌ను జయప్రదం చేయండి: ఏఐటియుసి

సత్తుపల్లి, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త):

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 16న జరిగే దేశ వ్యాప్త బంద్‌ను జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణలు పిలుపునిచ్చారు. శనివారం ఏఐటియుసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడి ప్రభుత్వం రెండవ సారి అధికారంలోకి వచ్చాక దేశంలో కార్మిక హక్కులను కాలరాస్తుందన్నారు. 44 కార్మిక చట్టాలను కాలుగు కోడ్స్‌గా విభజించి కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తుందని దేశంలో కార్మిక వర్గాన్ని విచ్ఛిన్నం చేయడం కోసం ప్రయత్నిస్తుందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని దేశ సౌరభౌమత్వాన్ని ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తూ దేశంలో కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఇట్టి ప్రయత్నాలను తిప్పి కొట్టేందుకు 16న జరిగే బంధ్‌కు కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని నరేంద్ర మోడీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీ గోదా నర్సింహారావు, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి సూర్య ప్రకాష్, ఉపేంద్ర చారి, కంచె శ్రీనివాస్, ఎన్టీఆర్ కాలనీ శాఖ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య, పాలకుర్తి నాగేశ్వరరావు, పాలకుర్తి శ్రీనివాసరావు, పాలకుర్తి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి విద్యార్థులకు అల్పాహారం వితరణ



*కామేపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

లైన్స్‌క్లబ్ ఆఫ్ ఖమ్మం గ్రేట్ వారిచే కామేపల్లి మండలం గోవింద్రాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ,తరగతి విద్యార్థులకు అల్పాహారంను వితరణగా అందించనుంది.శనివారం తొలిరోజు పండ్లను పంపిణీ చేసి విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.పబ్లిక్ పరీక్షలు పూర్తి అయ్యేంత వరకు 40రోజుల పాటు అల్పాహారం (స్నాక్స్)ను వితరణగా అందిస్తుంది.లైన్స క్లబ్ ఆఫ్ ఖమ్మం (గ్రేట్) ప్రెసిడెంట్ సత్యనారాయణరెడ్డి, ట్రెజరర్ పి.సుధాకర్, సీనియర్ లైన్ మెంబర్ డాక్టర్ సత్యనారాయణరెడ్డి,ఎం.దామోదర్‌రెడ్డి, సుంకు నాగిరెడ్డి అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించారు.లైన్స్‌క్లబ్ ముందుకు వచ్చి 10వ తరగతి విద్యార్థులకు వితరణగా అల్పాహారాన్ని అందిస్తున్నందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. నాగేశ్వరరావు, పీఆర్టీయు మండల అధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు కె.కుమారస్వామి, టి.శ్రీధర్, వెంకన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి: తాతా సుధాకర్





*కొణిజర్ల, ఫిబ్రవరి10,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పెద్దమునగాల గ్రామంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొణిజర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాతా సుధాకర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్థులతో కలిసి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ప్రపంచ దేశాలకు దిక్సూచి అని, భారతదేశం ప్రజలందరికి వారి ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాంగాన్ని తీర్చిదిద్ది అందించారని అన్నారు. గత 75 సంవత్సరాల నుండి నేటికి మన దేశం రాజ్యాంగబద్దంగా పరిపాలన కొనసాగించడం గర్వకారణమని, అందుకు గల కారుకుడైన డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌కు మనమందరం రుణపడి ఉంటామని, అటువంటి మహానీయుని ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేసి పేదరికం లేని సమాజాన్ని తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, గ్రామస్థులు తడికమళ్ళ బసవయ్య, సంసోన్, వాసు, సైదులు, రాంబాబు, తడికమళ్ళ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దయాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*పినపాక, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరలు తుంబూరి దయాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండలాధ్యక్షులు గొడిశాల రామనాథం, పార్టీ సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఇ.బయ్యారం క్రాస్ రోడ్డులో గల కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించారు. నాయకులు ఉడుముల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ముఖ్య అనుచరుడిగా ఉంటూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రజలు ఎటువంటి సమస్యలతో వచ్చినా ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా సహాయ సహకరాలు అందించడమే కాకుండా బాధితులకు ఉచిత వైద్యసేవలను అందించడంలో ముఖ్య భూమికను దయాకర్ రెడ్డి పోషించారని అన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని పినపాక మండల కాంగ్రెస్ తరుపున కోరుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవ్వాతి శ్రీను, పడిగ వీరబాబు, గొంది పూర్ణచందర్‌రావు, ఆరె సీతయ్య, మద్దెల సమ్మయ్య, వీరముష్టి నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రాష బడ్జెట్‌తో ప్రజలకు న్యాయం జరిగింది...



*కామేపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో పేద, మద్య తరగతికి కుటుంబాలకు న్యాయం జరిగిందని కాంగ్రెస్ నేత మేకల మల్లిబాబు యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలకు కట్టుబడి 6గ్యారంటీల అమలుకు రూ. 53,196కోట్లు కేటాయించడం పేద, మధ్య తరగతి కుటుంబాల్లో సంతోషాన్ని నింపుతుందన్నారు. అలాగే సాగునీటి రంగానికి, రూ. 28,024కోట్లు, దళితుల సంక్షేమానికి రూ. 21వేల 874కోట్లు కేటాయించడంపై ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు సంక్షేమానికి పేద్దపీట వేసిందని, ఈ బడ్జెట్ కేటాయింపులే కొలమానమన్నారు. జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లాకు ఎనలేని విధంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి పేదవాడికి ఇల్లు అందించడానికి తమ వంతు కృషి చేస్తామని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో మరీంత అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## బంజారాల దశాబ్దకాల కల సాకారం

*కామేపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :*



బంజారా జాతి మార్గదర్శకుడు ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఈనెల 15న తెలంగాణ ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో బంజారాల దశాబ్దకాల కల సాకారం అయందని కామేపల్లి మండల సేవాలాలన సేన కార్యనిర్వహక అధ్యక్షులు సపావట్ కిషన్ నాయక్ శనివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేబినెట్ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం వెంటనే జయంతి ఉత్సవాలకు రూ. 2కోట్లు విడుదల చేసి, ఫిబ్రవరి 15న ఎంపీ, ఎమ్మెల్యేలు, మండల, జిల్లా అధికారులు, ఉద్యోగ ఉపాధ్యాయులందరూ పాల్గొనేలా చేయాలని విజ్ఞప్తి చేయటం హర్షణీయమన్నారు. ఈ సమావేశంలో మండల అద్యక్షులు బి నాగేంద్రబాబు, రాష్ట్ర కార్యదర్శి బోడ మంగ్యాజీ, నందులాల్, ఉపేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.



## గ్యాస్ వినియోగదారుని వివరాలు తప్పని సరి

*పినపాక, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

మహాలక్ష్మి పథకం దరఖాస్తులు విచారణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిడిఓ చంద్రశేఖర్ కార్యదర్శులను ఆదేశించారు. మండల కేంద్రంలో దరఖాస్తుల విచారణ స్థానిక కార్యదర్శులతో కలిసి శనివారం పరిశీలించారు. ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు అందజేసిన దరఖాస్తులో గ్యాస్ నంబర్ నమోదు తప్పని సరిగా చేయాలని లేని పక్షంలో విచారణకు వచ్చిన అధికారులకు అందజేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో అర్హులైన లబ్దిదారులకు రూ.500లకే రాష్ట్ర ప్రభుత్వం గ్యాస్‌సిలిండర్ అందించనున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు ప్రజాపాలన దరఖాస్తుల విచారణ నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. విచారణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసే కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీకి 4 టీములను నియమించి ఆన్‌లైన్ నమోదు చేసేందుకు లాగిన్ ఇచ్చినట్లు తెలిపారు. దరఖాస్తుల విచారణకు వచ్చే టీమ్‌లకు ప్రజలు గ్యాస్ ఏజెన్సీ పేరు, వినియోగదారుని ఫోను నెంబర్, రేషన్ కార్డు, ఆధార్ నెంబర్ వివరాలు అందించి సహకరించాలని




## నెలనెల వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*

అమరజీవి నూతక్కి గంగాధర్‌రావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీన నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు నిర్వహించనున్న నెలనెల ఉచిత వైద్య శిభిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్దానిక ఎన్‌జిఆర్ సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు స్దానిక విలేకరులతో ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ఈ వైద్య శిభిరంలో బిపి, షుగర్‌తో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడా ఉచితంగా వైద్య సేవలు అందించనున్నారని ఆయన చెప్పారు. వైద్య శిభిరంలో డాక్టర్ కొల్లి అనుదీప్ ఎండి (జనరల్ మెడిసన్), ఎస్‌కే.హస్నద్‌బాబా (ఎంబిబిఎస్) రోగులకు వైద్య సేవలు అందిస్తారని ఆయన చెప్పారు. అలాగే, శరత్ మాక్స్ విజన్ వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తారని ఆయన చెప్పారు. అంతేకాక, షుగర్ పరీక్షలు ముందుగా చేయించుకుని వచ్చే వారికి వెంటనే మందులు పంపిణీ చేయడం జరుగుతుందని, లేని యెడల ఉదయం ఆరు గంటలకే వైద్య శిభిరంకు రోగులు వచ్చి షుగర్ పరీక్షలు చేయించుకోవాలని ఆయన చెప్పారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది సెల్ ఫోన్ నెంబర్‌లు 9490098225, లేదా 9949592544లలో సంద్రించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఆర్ సేవా కమిటీ నిర్వాహకులు గుడవర్తి నాగేశ్వరరావు, కేవి రామిరెడ్డి, కట్టెకోల వెంకన్న, వల్లంచెట్ల భాస్కరరావు పాల్గొన్నారు.

## పివి కు భారతరత్న ఇవ్వడం హర్షణీయం

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*



భారతదేశం మాజీ ప్రధాని, బహుభాషా కోవిదుడు, తెలంగాణ బిడ్డ పివి నర్సింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డును ప్రకటించడం పట్ల కాంగ్రేస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు, నేలకొండపల్లి-1 ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య హర్షం వ్యక్తం చేసారు. శనివారం నేలకొండపల్లిలో స్దానిక విలేకరులతో బొడ్డు బొందయ్య మాట్లాడుతూ తెలంగాణ గడ్డ పై పుట్టి భారత ప్రధాన మంత్రి స్దాయికి ఎదిగి ఒక ఆర్ధికవేత్తగా, సంస్కరణల రూపకర్తగా విశేషంగా కృషి చేసిన పివి నర్సింహారావుకు భారతరత్న అవార్డు లభించడం సముచిత గౌరవం ఇవ్వడమేనని ఆయన చెప్పారు. మాజీ ప్రధాన మంత్రి పివి నర్సింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించడం మంచి నిర్ణయంగా ఆయన అభివర్ణించారు. అలాగే, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా ప్రవేశపెట్టిన బడ్జెట్ బడుగు బలహీన వర్గాల సంక్షేమ బడ్జెట్‌గా ఆయన అభివర్ణించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్ధికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ నాయకులు గుడిబోయిన వెంకటేశ్వర్లు, షేక్.సుబాన్‌మియా తదితరులు పాల్గొన్నారు.

## అవెన్యూ ప్లాంటేషన్ పరిశీలించిన తహసీల్దార్

*పినపాక, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

పాతరెడ్డిపాలెంలో అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవెన్యూ ప్లాంటేషన్‌ను తహసీల్దార్ వీరభద్రప్రసాద్, ఫారెస్ట్ రేంజ్ అధికారిణి తేజస్వితో కలిసి శనివారం పరిశీలించారు. అనంతరం ప్లాంటేషన్‌లో వేసిన మొక్కలను పర్యవేక్షిస్తూ ప్రత్యేక చొరవ చూపించాలని అటవీశాఖ అధికారులకు తహసీల్దార్ సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణ సమతుల్యత కాపాడే నేపథ్యంలో హరిత హారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# నిలువెల్లా నిర్లక్ష్యం!

**ఆశ్రమపాఠశాల క్వాటర్లన్నీ ఖాళీ**

**స్థానికంగా ఉండని ఉపాధ్యాయులు**

**రూ.వందలాది కోట్లు వెచ్చించినప్పటికీ ఫలితం శూన్యం**

**అధికారుల అండదండలతోనే ఉపాధ్యాయులు రాకపోకలు**

**ఫలితంగా వెనకబడుతున్న ఏజెన్సీ గిరిజన విద్య**



**ఇల్లెందు, ప్రభాతవార్త:**
ఆశ్రమ పాఠశాల నిర్మించాలంటే రూ. వందలకోట్లతో ముడిపడిన అంశం. నూతన హంగులతో సకల సౌకర్యాలతో కూడిన వసతులను కల్పించారు. అంతేకాదు ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన విద్యార్థులో విద్యా ప్రమాణాలను పెంపొందించడానికి ఉపాధ్యా యులకు పాఠశాలల్లోనే క్వార్టర్లను ఏర్పాటు చేస్తారు. ఇలా చెప్పకుంటూ పోతే ఇల్లెందులో రెండు మూడు మినహా మిగతా ఆశ్రమాల్లో అన్నిహంగులతో ఏర్పాటైనవే. ఈ నెపథ్యాన్ని పరిశీలిద్దాం.

స్థానికంగా ఉండాల్సిన ఉపాధ్యాయులు ఖమ్మం కేంద్రంగా ఉంటూ రాకపోకలు నిర్వహిస్తున్నారు. అధునాథన భవనాలను ఆశ్రమాల్లో కేటాయించినప్పటికీ ఎవ్వరూ స్థానికంగా ఉండటం లేదు. విద్య, వైద్యం మరంత మెరుగైన అవకాశాల కోసం ఖమ్మం ఇల్లెందు కేంద్రం నుంచి రాకపోకలు నిర్వహిస్తున్నారు. ఇల్లెందు, గుండాల, టేకులపల్లి మండలాల్లో ఉన్న ఆశ్రమాల్లో స్థానికంగా ఉపాధ్యాయులు ఉండాల్సినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వందలాది కోట్ల రూపాయలతో నిర్మించిన అధునాతన భవనాలన్నీ బూజుపట్టి దర్శనమిస్తున్నాయి. ఇతర ప్రాంతాల నుంచి ఉపాధ్యాయులు రాకపోకలు సమయం పాటించడంలేదు. రావడం అరగంట లేటు పోవడం అరగంటు ముందు అన్నట్లుగా కొనసాగుతుంది. ఈ తతంగానికి కారణం పర్యావేక్షణ లోపమే. అధికారి నిబద్ధతతో వ్యవహరిస్తే ఈ సమస్యలు తలెత్తేవి కాదు. అందుకే ప్రతి సంవత్సరం ఏజెన్సీ గిరిజన పాఠశాలల్లో విద్య వెనకబాటుకు గురవుతుంది. సగానికి సగం విద్యార్థులు ఉత్తీర్ణత కాకపోవడం ఇందుకు నిదర్శనమని చెప్పొచ్చు.

**-డీడీ ఉన్నారనే ధీమా..**

పర్యావేక్షణ అధికారి జిల్లా స్థాయి అధికారులతో అండదండలు ఉన్నాయనే ధీమాతోనే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నానరనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పై అధికారుల అండదండలు ఉండటం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. అంతేకాదు ఉపాధ్యాయుల్లో సమయపాలన లేకుండా పోయింది. మెనూ విషయానికి వస్తే చూపిచ్చేది బారెడు పెట్టేది బెత్తడనే తరహాలో వ్యవహరిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, పీవో ఐటీడీఏ దృష్టి సారించి ఆశ్రమాల్లో నాణ్యమైన విద్యను అందించాలని ఏజెన్సీ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. ఇలానే కొనసాగితే రానురాను ఆశ్రమ పాఠశాలల్లో విద్యారత్థుల సంఖ్యతగ్గే అవకాశం లేకపోలేదు. ఇదిలా ఉంటే ప్రభాతవార్తకు స్పందన లభించింది. స్పెషల్ అధికారి ఇల్లెందు, గుండాల మండలాల్లో పర్యటించినట్లు తెలులస్తోంది. పలు ఆశ్రమ పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించి. విద్యా ప్రమాణాలపై ఆరా తీసినట్లు సమాచారం.



# శోభాయమానంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి కళ్యాణం శోభా యమానంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు పొడిచేటి రామభద్రాచార్యులు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# వార్త పత్రిక ఆధ్వర్యంలో మెగా టోర్నీ అమోఘం

**- అధికారులను సమన్వయం చేయడం గొప్ప ఆలోచన : జడ్జి రామారావు**

**- పోటీపోటీగా తలపడిన జట్లు**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:**
వార్తా దినపత్రిక 28వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా రెండవ రోజు ఆట ముగిసే సమయానికి వార్తా దినపత్రిక వారు మూడు మ్యాచ్‌లు నిర్వహించడమైంది. ముఖ్య అతిథులుగా జిల్లా అదనపు జడ్జి రామారావు విచ్చేశారు. ఈ సందర్భంగా జడ్జి రామారావు టాస్ వేసి రెండవ రోజు క్రికెట్ పోటీలను ప్రారంభించారు. జడ్జి రామారావు మాట్లాడుతూ... వార్తా పత్రిక నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్‌లో అధికారులసమన్వయం చేసుకుంటూ టోర్నమెంట్ నిర్వహించడం చాలా గొప్ప విషమని అన్నారు. ఎప్పుడూ తమ విధినిర్వహణలో బిజీగా ఉండటంతో పాటు



ఎన్నో టెన్షన్లతో గడిపే వారికి కొద్దిసేపు ఆట విడుపుగా, మైండ్ రిలాక్సేషన్ కోసం ఈ క్రికెట్ పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు. పోలీస్, మీడియా, జ్యుడీషియల్, ఫారెస్టు, ఎడ్యుకేషన్, ఎలక్ట్రికల్, కలెక్టరేట్, డాక్టర్స్, సింగరేణి నుంచి అధికారులు, ఉద్యోగుల జట్లను ఎంపిక చేసి పోటీలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఒకే వేదికపై ఎనిమిది విభాగాలకు చెందిన వారితో క్రికెట్ మెగా టోర్నీ జరపడం హ్యాట్సాఫ్ అన్నారు. వార్తా పత్రిక ప్రజల సమస్యలను అధికారులకు తెలియజేస్తూ వారి సమస్యల పరిష్కారంలో తమవంతు పాత్ర పోషిస్తుందని, వార్తా పత్రికకు పూర్వ వైభవం వచ్చిందని అన్నారు. అందరినీ ఏకం చేస్తూ సమన్వయంతో పోటీలు నిర్వహిస్తున్న వార్తా పత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఎనిమిది శాఖలతో పాటు మీడియా మిత్రులు కూడా తలపడటం చాలా బాగుందని, ఈ క్రీడల వల్ల అధికారులు, మీడియా మధ్య స్నేహాభావం మరింత పెరుగుతుందని చెప్పారు.



**- పోటీపోటీగా తలపడిన జట్లు**

వార్తా పత్రిక ఆధ్వర్యంలో జరుగుతున్న మెగా క్రికెట్ టోర్నమెంట్‌లో రెండవ రోజు శనివారం హోరాహోరీగా క్రీడాకారులు తలపడ్డారు. మొదటి మ్యాచ్‌లో కలెక్టరేట్ వర్సెస్ డాక్టర్స్ జట్ల మధ్య పోటీ జరిగింది. మొదటి మ్యాచ్‌లో డాక్టర్స్ జట్టు సత్తా చాటుకుంది. రెండవ మ్యాచ్‌లో విద్యుత్‌శాఖ వర్సెస్ న్యాయశాఖ జట్లు తలపడ్డాయి. న్యాయశాఖ జట్టు విద్యుత్‌శాఖ విజయం సాధించింది. మూడో మ్యాచ్‌లో మీడియా వర్సెస్ ఎడ్యుకేషన్ జట్లు తలపడ్డాయి. ఎడ్యుకేషన్ జట్టు ఘన విజయం సాధించింది.

# రేపు జిల్లా స్థాయిలో అవగాహనా సదస్సు

**కొత్తగూడెం, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:**
ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంను జిల్లాలో అమలు చేసేందుకు గాను ఈ నెల 12వ తేదీన జిల్లాస్థాయిలో అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ప్రియాంక ఆల ఒక ప్రకటనలో తెలిపారు. 12వ తేదీ మద్యాహ్నం 3 గంటలకు కలెక్టరేట్‌లో ఈ అవగాహన సదస్సు ఉంటుందని, 18 రకాల కుల వృత్తులు, సంప్రదాయ వృత్తులు వారిని అభివృద్ధి చేసేందుకు, వారికి గుర్తింపు, ఆర్థిక సాయం తోడ్పడుతుందని అన్నారు. కుమ్మరి, వడ్రంగి లాంటి కుల వృత్తుల వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో జిల్లాస్థాయి అధికారులు, కేంద్ర ప్రభుత్వ సంస్థల నరుంచి అధికారులు హాజరవుతారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సీతారాం కోరారు.

# మావోయిస్టు కొరియర్ అరెస్ట్

**-పేలుడు పదార్థాలు, కరపత్రాలు స్వాధీనం**

**చర్ల ప్రభాతవార్త:**
ఛత్తీస్‌ఘఢ్‌లో మావోయిస్టులపై భద్రతా బలగాలు రోజురోజుకు కట్టడికి కట్టుదిట్టం చేస్తున్నారు. ఈ క్రమంలో లొంగుబాట్లు అరెస్టులు జరుగుతున్నాయి. తాజాగా బీజాపూర్ జిల్లాలో ఓ మావోయిస్టు కొరియర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా బడే తుంగలి పోతేనార్ అటవి ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతుండగా ఆ ప్రాంతంలో అనుమానస్పదంగా కనబడిన వ్యక్తిని అదుపులోకి తీసుకునే క్రమంలో పోలీసులను చూసి పారిపోతుండగా వెంబడించి అతన్ని పట్టుకోవడం జరిగింది. అతని వద్ద ఉన్న కిట్ బ్యాగులో టిఫిన్ బాంబ్ కార్డెక్స్ వైర్, డిటోనేటర్, కరపత్రాలు, బ్యానర్లను, విద్యుత్ వైర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.